మహా మాయ 18

# జయభేరి

డిటెక్టివ్. మిస్టరీనవల



మహామాయ-18

# జయభేరి

రచన

కనకమేడల

VIGNANA SAHITI
MADRAS-17

ప్రథమ ముద్రణ
మే 1957

పాఠకులకు, ఏజెంట్లకు

ఏజెంట్లకు ప్రత్యేకంగా ఒక మనవి. నెలకు మూడు నాలుగు పుస్తకాలు వెలువరించమని కొందరు కోరుతున్నారు. అయితే చాలమంది ఏజెంట్లు పుస్తకాలు వెలువడిన చాలా కాలంవరకు డబ్బు పంపడంలేదు. ఇలా అశ్రద్ధ చేస్తే ఆయా ఊళ్ళలో ఏజెన్సీలు మార్చక తప్పదని తెలియ చేస్తున్నాం.

కొందరు ఏజెంట్లు, పాఠకులు వి. పి. పి. లో పుస్తకాలు పంపవలసిందిగా వ్రాస్తున్నారు. వి. పి. పి. లో గాని అప్పుగాగాని పుస్తకాలు పంపలేమని అనేకసార్లిదివరకే తెలియ చేసి ఉన్నాం. ఇలా కోరేవారు డిపాజిట్టు కట్టవచ్చు.

అభివందనాలతో,
డైరెక్టర్

వెల
50 న. పై.

ముద్రణ
సాహితీ ప్రింటర్స్
మద్రాసు-17

ముసుగు వ్యక్తి యమదూత చరిత్ర చెప్పనారంభిస్తాడు. యమదూత అసలు జయపురం మహారాజువద్ద గూఢచారి. మహారాజు పెంపుడు కొడుకును ఎవరో ఎత్తుకుపోగా అతని కోసం బయలు దేరిన యమదూత ఇతరుల మోసంలో పడి అతనినే సంహరిస్తాడు. ఈ నేరాన్నుండి తనను కాపాడుకోడానికి మారు వేషంలో మారు పేరుతో తిరగవలసి వస్తుంది. అతను చంపిన యువరాజు భార్య రుక్మిణి అతనిమీద పగ సాధించడానికి పూనుకుంటుంది. ఆమె నెలాగైనా హతమార్చే ప్రయత్నంలో ఉంటాడు యమదూత. ఒక రోజు ఆమెను, ఆమె సహాయకురాలిని తరుముకుంటూ వెళ్ళిన యమదూత వాళ్ళతో పాటు ఒక నూతిలో దూకుతాడు. అక్కడ ఒక సొరంగ మార్గం కనిపిస్తుంది. దానిలో ముందుకు సాగుతాడు యమదూత. తర్వాత—

## 1

యమదూత గుర్రంమీద వెనక్కి వెళ్ళిపోగానే అతని అనుచరులకేమీ తోచలేదు. కాసేపట్లో అతను తిరిగి వస్తాడేమోనని ఎదురు చూశారు కాని రాలేదు. తమ యజమాని

ఎక్కడికి వెళ్ళింది, ఏమైంది తెలియక యమదూత అనుచరులు అక్కడే నేలమీద చతికిలబడిపోయారు.

అలా ఎంతసేపు గడచిందీ వాళ్ళకు తెలియదు. తమ ఎదురుగా స్పృహ తప్పి పడిపోయి ఉన్న ఆ వ్యక్తిని గురించిన ఆలోచనకూడా వాళ్ళకు కలగలేదు. చాల సేపటికి ఆ వ్యక్తి నెమ్మదిగా కదలడం వాళ్ల కంట పడింది. ఆ వెంటనే అతనికి స్పృహ వచ్చింది.

యమదూత అనుచరులకేమీ తోచడంలేదు. ఆ వ్యక్తి తాళ్లతో బంధించబడి ఉండడంవల్ల వాళ్ళు కొంత ధైర్యంగానే ఉన్నారు. అతను కళ్ళు తెరచి ఓసారి చుట్టూ చూశాడు. ఎదురుగా యమదూత కనిపించలేదు. అతని అనుచరులు దిగులుగా కూర్చుని ఉండడం గమనించాడు.

తన ముఖంమీది ముసుగు తొలగించబడి ఉండడం, చుట్టూ ఉన్న వ్యక్తులు తన వైపే చూడడం గమనించిన ఆ వ్యక్తి తన విషయం అందరికీ తెలిసిపోయిందేమో ననుకున్నాడు.

"నేనెక్కడున్నాను?" ఆ వ్యక్తి నిస్సహాయుడిలా నటిస్తూ ఎదురుగా ఉన్న వాళ్లనడిగాడు.

"యమదూత అనుచరుల కెదురుగా ఉన్నారు." ఒకతను వ్యంగ్యంగా అన్నాడు.

ఆ వ్యక్తికి కొంచెం ఆశ్చర్యం కలిగింది. యమదూత తనను మోసగించాడన్నమాట. అతనెవరో తనకు సరిగా తెలియకపోవడంవల్ల ఈ ఇబ్బంది ఏర్పడింది.

"అతను నన్నెందుకు బంధించినట్టు?" మళ్ళీ అడిగాడు.

"ఏమో, ఆ సంగతులన్నీ మాకు తెలియవు," అన్నాడు మరొకతను.

ఆ వ్యక్తి ఒకసారి అటూ ఇటూ చూశాడు. తర్వాత తన చేతులకి బంధింపబడి ఉన్న తాళ్ళవంక చూసి చిరునవ్వు నవ్వుకున్నాడు.

"నాకు ఆకలిగా ఉంది," అన్నాడు నెమ్మదిగా.

అక్కడున్న వాళ్లలో ఒకతను గుహవైపు పరుగుతీశాడు.

"ఇంతకూ యమమూత ఎక్కడ?" మళ్ళీ అడిగాడతను.

"ఆయన ఎక్కడికో వెళ్ళారు. ఇంకా రాలేదు," అని సమాధాన మిచ్చాడొక అనుచరుడు.

ఇంతలో గుహలోకి వెళ్ళిన వ్యక్తి ఏదో ఆహారం తీసుకు వచ్చి ఆ వ్యక్తి ముందుంచాడు.

ఒకసారి ఆ ఆహారం వంక చూసి అతను నెమ్మదిగా అన్నాడు.

"మరి నేనీ ఆహారం తినేదెలా? చేతులు బంధించి ఉన్నాయిగా."

అనుచరులు ముందు ఒకరి మొఖా లొకరు చూసుకున్నారు.

"మనం ఇంతమంది ఇక్కడున్నాం. ఒక్క వ్యక్తి మనల్నేం చెయ్యగలడు? అతను ఆహారం తినేలా చెయ్యడం మన ధర్మం," అన్నాడొక అనుచరుడు.

మిగిలిన వాళ్లు సరేనంటూ తలలు ఊపారు. ఆ అనుచరుడు అతని చేతికట్లను విప్పాడు. కట్లు విప్పగానే ఆ వ్యక్తి చివాలున లేచి నిలబడ్డాడు.

౧. నా దారికి అడ్డురాకండి. లేకపోతే ప్రమాద
ఉుతుంది," అన్నాడు బిగ్గరగా ఆ వ్యక్తి.

లు అంతులేని ఆశ్చర్యంలోంచి కాసేపటిలో
రు. అతను తమను మోసగించ బోతున్నాడని
ంసే కత్తులు దూసి అతనిమీద కలియబడడానికి
కారు.

మరుక్షణంలో ముసుగు మామూలుగా సర్దు
తన వాడి కత్తిని ఒరలోంచి లాగి అందరినీ
గా ఎదుర్కొన్నాడు.

ా తిరుగుతున్న అతని కత్తిని ఆపగల శక్తి యమ
చరులలో ఎవరికీ లేకపోయింది. అతని చాతు
శ్చర్యపోతూ అందరూ మౌనంగా నిలబడి

సరించి ప్రయోజనంలేదు. మీరు యథా
నిలచిపొండి," అని ఓసారి అందరినీ హెచ్చ
రు తన దారిన తను బయలుదేరాడు. చుట్టు
ఎక్కడైనా తన గుర్రం లభిస్తుందేమోనని
కాని లాభంలేకపోయింది.

నించి అతను తిన్నగా భూగృహంవైపు బయలు
అప్పటి కింకా రఘువీర్, మహారాజు కాలేదు.
ప్పుడే వివాహ ప్రయత్నాలు జరుగుతున్నాయి.
త్నాలలో ముఖ్యంగా మంత్రి సాధు మునిగిపోయి

ఉన్నాడు. బికారి అతనికా విషయంలో తోడుగా ఉన్నాడు.

యమదూత గుహ దగ్గరినించి చాలదూరం నడచి చివరికొక గ్రామంలో ఒక గుర్రాన్ని సంపాదించి దానిమీద హుటాహుటిని భూగృహం చేరుకున్నాడా ముసుగు వ్యక్తి. ప్రయాణం చేస్తున్నంతసేపూ అతని మనస్సులో యమదూతకు సంబంధించిన రకరకాల ఆలోచనలు చెలరేగుతూనే ఉన్నాయి.

భూగృహాన్ని అతను సమీపించే సమయానికి లోపలినించి సాధు, బికారి బయటికి రావడం అతను చూశాడు. దగ్గర్లోనే ఉన్న ఒక చెట్టు చాటుకి తప్పుకుని వాళ్ళెటు వెళ్తున్నదీ పరిశీలించసాగాడు.

ఇంతలో తిరిగి భూగృహానికి సంబంధించిన ఆ భవనంలోంచి మరెవరో బయటికి వస్తున్న చప్పుడు అతనికి వినిపించింది. వెంటనే అతని చూపులు వెనక్కి తిరిగాయి. ఎవరో ఇద్దరు వ్యక్తులు అటునించి కంగారుగా బయటికి రావడం చూశాడు. ఆ ఇద్దరూ మారువేషాలలో ఉన్న స్త్రీలేమోనని అతనికి అనుమానం కలిగింది.

సాధు, బికారి కనిపించకుండా వెళ్ళిపోగానే ముసుగు వ్యక్తి భవనంలోంచి వస్తున్న ఆ ఇద్దరు వ్యక్తులకీ ఎదురు వెళ్ళాడు. వాళ్ళి ముసుగు వ్యక్తిని చూడగానే కంగారు పడసాగరు.

"మీ పేరు రుక్మిణి అనుకుంటాను" అతను ఒక వ్యక్తి వంక చూస్తూ అన్నాడు.

"మీ రెవరో తెలుసుకోవాలనుకుంటున్నాను," రుక్మిణి ఆశ్చర్యంగా అంది.

"నేనెవరినో మీరు తర్వాత తెలుసుకుందురుగాని. మీ రిద్దరూ ఎవరో నాకు తెలుసు. నేను మీకు శత్రువును కాను. వీలయితే సాయం చేయగలవాడినే. మిమ్మల్ని గురించి ఒకటి రెండుసార్లు బాబాజీ చెప్పగా విన్నాను," అతనన్నాడు.

"బాబాజీ మీకు తెలుసా?"

"బాగా తెలుసు. ఆయన నా ముఖ్యమిత్రులలో ఒకడు," అన్నాడా వ్యక్తి మరింత దృఢస్వరంలో.

"అయితే నిజం చెబుతున్నాను. మీరు మమ్మల్ని సరిగానే పోల్చుకోగలిగారు," రుక్మిణి అంది.

"మీరు భూగృహంలోకెలా వచ్చారో నాకు తెలియకుండా ఉంది!" అన్నాడా వ్యక్తి ఆశ్చర్యంగా.

రుక్మిణి నెమ్మదిగా అంది.

"యమదూత మమ్మల్ని తరుముసాగాడు. అతనికి భయపడి మేం ఒక నూతిలో దూకాం. అది అసలు నీళ్ల నుయ్యి కాదని, అడుగున దట్టంగా పచ్చగడ్డి మొలిచి ఉంటుందని, దాని అడుగునించి ఒక రహస్య స్థలానికి సొరంగ మార్గం ఉందని ఒకసారి బాబాజీ చెప్పగా విన్నాను. అందుచేత ధైర్యం కొద్దీ నూతిలో దూకాం. ఆ సొరంగ మార్గాన బయలుదేరాం. చివరికీ భవనంలోకి వచ్చి చేరాం. ఇక్కడి నించి బయటికి వెళ్దామనుకుంటుండగా మీరు కనిపించారు."

ఆ వ్యక్తి కాసేపాలోచించి అన్నాడు.

"అయితే యమదూతకూడా మీతోపాటు ఇక్కడికి వస్తాడనుకుంటాను."

"బహుశా రాడని నా నమ్మకం. ఆ నూతిలో దూకడానికి భయపడి అతను వెనక్కి వెళ్ళిపోయి ఉంటాడను కుంటున్నా," రుక్మిణి అంది.

"అదే పొరపాటు. యమదూత నువ్వనుకున్నంత పిరికి వాడు కాడు. పులినోట్లో చెయ్యి పెట్టగల ధైర్యశాలులలో అతనొకడు. అతడు దేనికీ భయపడడు. చెయ్యదలచుకున్న పనిని మధ్యలో వదలడం అతనెప్పుడూ చేయడనే నా నమ్మకం," అతనన్నాడు.

వాళ్లు మాట్లాడుకుంటున్న సమయంలోనే వెనుక ఉన్న భవనంలోంచి తిరిగి అడుగుల చప్పుడు వినిపించింది.

అందరి దృష్టులూ ఆ ప్రక్కకు తిరిగాయి. యమదూతను చూడగానే రుక్మిణి, ఆమె సహాయకురాలు భయపడ సాగారు.

"మీరు భయపడకండి. అతని సంగతి నేను చూస్తాను," అంటూ ముసుగు వ్యక్తి రెండడుగులు ముందుకు వేసి యమదూత కెదురుగా వెళ్ళాడు.

యమదూత అకస్మాత్తుగా ముసుగు వ్యక్తిని అక్కడ చూడగానే ఆశ్చర్యపోయాడు. తన గుహ దగ్గిర వదలి వచ్చిన ఈ ముసుగు వ్యక్తి తన అనుచరులను మోసగించి ఇక్కడి కెలా రాగలిగాడా అని ఆలోచిస్తూ ఒక్క క్షణం మౌనంగా నిలబడిపోయాడు.

ంలా నిలబడ్డావ్. ఇక్కడికెలా వచ్చానని ఆశ్చ
ందా ?" ఆ వ్యక్తి ప్రశ్నించాడు.
ు. నేను ఈ భవనంలోకి వచ్చిన సారంగ
గురించి ఆలోచిస్తూ ఆశ్చర్యపోతున్నాను,"
యమదూత.
క్తి గంభీరంగా నవ్వాడు. ఆ నవ్వు యమదూత
గుచ్చుకున్నట్టయింది.
తూ నువ్వు నన్నన్వేషిస్తూ తిరగడానికి గల
ాకు తెలియడంలేదు," అన్నాడతను.
క్తి నవ్వుతూనే సమాధాన మిచ్చాడు.
నిన్ను వెదకుతూ బయలుదేరలేదు. ఏదో పని
క్కడికో బయలుదేరితే దారిలో నువ్వు
ు."
" ఏమీ పనిలేకపోతే నన్నడ్డగించకు" అంటూ
ముందుకు అడుగు వెయ్యబోయాడు.
" భయంకరంగా గర్జించాడావ్యక్తి.
ూత అక్కడే ఆగిపోయాడు. అతని చూపులు
కొంచెం దూరాన వెనుకగా నిలబడి ఉన్న
ామె సహాయకురాలిమీద పడుతున్నాయి. అలా
నిలబడాలో అతనికి తోచలేదు.
ం ఉంటే నాతో యుద్ధానికి తలపడు. లేకపోతే
ిన వెనక్కి వెళ్ళిపో," అన్నాడా వ్యక్తి

యమదూత కీమాట కోపాన్ని కలిగించింది. అతనిలోని సహనశక్తి నశించింది.

"వెనక్కి తిరిగి వెళ్ళడంకోసం నేనిక్కడికి రాలేదు. నేను వచ్చిన పనిని నిర్వహించిం తర్వాతనే వెనక్కి తిరుగుతాను," యమదూత నిశ్చయపూర్వకంగా సమాధానమిచ్చాడు.

ఆ వ్యక్తి యమదూత జవాబు వినగానే కత్తిదూశాడు. కత్తికి కత్తితోనే సమాధాన మివ్వవలసిన అవసరం ఏర్పడింది యమదూతకు. అతనుకూడా మరుక్షణంలో కత్తి దూశాడు.

ఇద్దరికీ మధ్య జరుగుతున్న భయంకరమైన ఆ యుద్ధాన్ని చూస్తూ రుక్మిణి, ఆమె సహాయకురాలు ఆశ్చర్యంగా నిలబడిపోయారు. యమదూత చాలా బలవంతుడనీ, కత్తి యుద్ధంలో అతని కెవరూ సాటిరారనీ రుక్మిణి చాలా సార్లు విన్నది.

అయితే ఈ ముసుగు వ్యక్తి యమదూత కే పరిస్థితిలోనూ లొంగిపోయే రకం కాదు. ఇక లాభంలేదనుకున్న యమదూత అతని ఎదటి నుండి తప్పించుకోవడ మెలాగా అని ఆలోచించసాగాడు. తన కంటే బలవంతులులేరని గర్వపడుతున్న యమదూతకు చివరి కిది క్రొత్త అనుభవంగా పరిణమించింది.

కాసేపటిలో యమదూత చేతిలోని కత్తి ఆ వ్యక్తి కొట్టిన దెబ్బకు ఎగిరి దూరాన పడింది అతను గంభీరంగా అట్టహాసం చేస్తూ యమదూత వంక చూశాడు.

"ఇప్పుడేమంటావ్ ?

యమదూత మాట్లాడలేకపోయాడు. ఏం మాట్లాడాలో అతనికి తోచలేదు. ఒక ప్రక్క అబలల ఎదుట తనకు కలిగిన అవమానానికతను క్రుంగిపోతున్నాడు. కాని ఏమిటి ప్రయోజనం? తనకంటే తన ప్రత్యర్థి చాలా బలవంతుడు.

"మాట్లాడవే ?" అతను మళ్ళీ గర్జించాడు.

యమదూత మళ్ళీ జవాబివ్వలేదు. తిరిగి ఆ వ్యక్తి అన్నాడు.

"సరే. ఈసారికి నిన్ను వదలి వేస్తున్నాను. నువ్వు నాకు శత్రువువి కాకపోవడంచేత ఒకసారి వదలివేయ తల్చుకున్నాను. కాని నువ్వు నాకు గాని, నా రక్షణలో ఉన్న ఆ ఇద్దరికిగాని ఎటువంటి అపాయం తలపెట్ట తల్చుకున్నా ఊరుకోను. నీ దారిన నువ్వు వెళ్లు."

యమదూత మారు మాట్లాడకుండా ఒక ప్రక్కగా నడచి వెళ్ళిపోయాడు. కొంతదూరం వెళ్ళి ఓసారి వెనక్కి తిరిగి చూశాడు. వెనుక కనిపిస్తున్న ఆ చిన్న భవనం ఎక్కడిదో యమదూత గుర్తించ కలిగాడు. తిరిగి తలవంచుకుని ముందుకు సాగాడు.

యమదూత వెళ్ళిపోగానే ఆ వ్యక్తి మందహాసంచేస్తూ రుక్మిణిని సమీపించాడు.

"అతను మిమ్మల్ని బాధ పెడుతున్నట్టున్నాడు పాపం!" అన్నాడతను.

"ఔను. అసలతనిని రెచ్చగొట్టింది మేమే అయినా అతని నెదుర్కొనగల సాహసం మాకు కలగడంలేదు," రుక్మిణి నెమ్మదిగా అంది.

"అతనిని చూస్తే రాజులు సైతం భయపడిపోతారు. అలాంటి వ్యక్తిబారినుండి మిమ్మల్ని మీరు రక్షించుకో గలగడం సామాన్య విషయంకాదు. అతనొకసారి తలచు కున్న పనిని పూర్తిచేసేవరకు వదలడు."

"మేమెవరిమో అతనికి తెలియడంవల్లనే ఈ అనర్థం ఏర్పడింది. తెలియకుండా ఉంటే అతనసలు మమ్మల్ని గురించి ఏ మాత్రం ఊహించగలిగే వాడేకాదు," రుక్మిణి అంది.

"సరే. ఇప్పుడు జరిగిందేదో జరిగిపోయింది. మిమ్మల్ని ఒక రహస్య స్థలంలో కొన్నాళ్ళు దాచి కాపాడాలనుకుం టున్నాను. ఆ స్థలం ఎక్కడుందో యమదూత ఏ మాత్రం కనుక్కోలేడు," ఆ వ్యక్తి అన్నాడు. రుక్మిణి మాట్లాడలేదు.

ఆమె మౌనాన్ని అంగీకారంగా భావించిన ఆ వ్యక్తి ఇద్దరినీ తనతోపాటు రమ్మని సంజ్ఞ చేశాడు. అతను నెమ్మ దిగా భవనంలో ప్రవేశించాడు. ఇద్దరూ అతని ననుసరిం చారు. కాసేపటికి ముగ్గురూ భూగృహంలో ప్రవేశించారు.

## 2

ఆ ముసుగు వ్యక్తి చేతిలో ఓడిపోయిన యమదూత అవ మాన భారంతో క్రుంగిపోతూ కొంతదూరం వెళ్ళాడు.

అలా వెళ్తూ అత నప్పుడప్పుడూ వెనక్కి తిరిగి చూస్తూనే ఉన్నాడు.

వెనక నిలబడిన వారందరి మాపులూ తనమీదినించి తొలగిపోయాయని గ్రహించగానే యమదూత చటుక్కున ఒక చెట్టు చాటుకు తప్పుకున్నాడు.

ఆ వ్యక్తి ఎవరో తనకు సరిగా తెలియదు. ఒకటి రెండు సార్లు భూగృహం ప్రాంతాల్లోనే మంత్రి సాధుతోపాటు చూసినట్టు గుర్తు. అతను తనకు వ్యతిరేకంగా ఎందు కిలాంటి పనులు చేస్తున్నాడో మాత్రం అర్థంకావడం లేదు.

అతనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో అతను ఆ చెట్టుచాటున నిలబడి ఏం జరుగుతున్నదీ పరిశీలించి చూడ నారంభించాడు.

వాళ్ళు ముగ్గురూ మాట్లాడుకున్న విషయాలేమిటో యమదూతకు వినిపించలేదు. కాని వాళ్ల హావభావాలను బట్టి ఆ వ్యక్తి రుక్మిణికేదో విధంగా సాయం చెయ్యడానికి పూనుకున్నట్టుగా మాత్రం రూఢిగా తెలుస్తోంది.

యమదూత అక్కడినించి కదలకుండా రెప్పవాల్చకుండా అటే చూడసాగాడు. చివరికా ముగ్గురూ తిరిగి భవనంలో ప్రవేశించడం అతని కంటపడింది. మరుక్షణంలో అతను కూడా చెట్టుదగ్గరినించి కదిలాడు.

అప్పటికి చీకటి పడింది. మసక చీకటిలో ఆకారాలంత స్పష్టంగా తెలియడంలేదు. యమదూత అడుగులో అడుగు వేసుకుంటూ కొంత దూరం నడిచాడు. తర్వాత ఆ ముగ్గురూ ఎక్కడికో వెళ్ళిపోయారని గట్టిగా నిర్ణయించుకుని గబగబా

ఎవరికీ కనిపించకుండా తానుకూడా ఆ భవనంలో ప్రవేశించాడు.

అక్కడినించి వాళ్ళెటు వెళ్ళారా అన్న సంశయం అతనిని పీడించసాగింది. తాము వచ్చిన సొరంగ మార్గం గుండా వెనక్కి వెళ్ళారా లేక భూగృహంలో ప్రవేశించారా అనేది అతని ముఖ్యమైన అనుమానం.

ఆలోచిస్తూ అక్కడే నిలబడిపోయాడు యమదూత. కాని ఎంతకూ వాళ్ళెటు వెళ్ళారో తెలుసుకోడానికి తగిన ఆధారం అతనికి లభించలేదు. అలా అతనక్కడ కాసేపు నిలబడి చివరికి భూగృహంలో ప్రవేశించి చూద్దామని నిర్ణయించుకున్నాడు.

నిర్ణయానుసారం ఒక్కడుగు ముందుకు వేశాడో లేదో యమదూత భుజంమీద ఎవరిదో చెయ్యిపడినట్టయింది. కంగారుగా యమదూత వెనక్కి తిరిగి చూశాడు. చీకటిలో అంత స్పష్టంగా కనిపించకపోయినా తన భుజంమీద చెయ్యి వేసిన వ్యక్తి కపాలి అని యమదూత గ్రహించ గలిగాడు.

కపాలిని మంథర ఇంటిలో యమదూత అనేకసార్లు చూశాడు. మంథరకు అతను బంధువేమో తెలియదు కాని ధైర్యసాహసాలలో గట్టిగాడు. అనేక పనుల సందర్భంలో తనకు తోడుగా వచ్చాడు కూడా.

అసలు మంథరను గురించి కూడా యమదూత కొక రకమైన అభిప్రాయం ఉంది. తప్పనిసరి పరిస్థితిలో మంథర వేశ్యగా బ్రతుకుతున్నది కాని నిజానికి చాలా తెలివిగలది. గూఢచారిణిగా బాగా రాణిస్తుంది. ఆమెకు తగినవాడే

కపాళి. తన దగ్గర గూఢచారులకు సంబంధించిన రహస్యాలెన్నో చాకచక్యంతో తెలుసుకున్నాడు.

"ఏమిటి విశేషాలు ?" యమదూత మందస్వరంలో కపాళిని ప్రశ్నించాడు.

మాట్లాడుకోడానికది తగిన స్థలం కాదని, తనతో రమ్మని కపాళి యమదూతకు సంజ్ఞ చేశాడు. తాను ఏదో పనిమీద బయలుదేరినా మంథరకు సంబంధించిన విషయాలు తెలుసుకోవాలన్న ఆతురతకొద్దీ యమదూత కపాళి ననుసరించాడు. ఇద్దరూ కాసేపటిలో ఆ భవనంలోంచి బయటపడి అడవిలో ప్రవేశించారు.

ఒక చెట్టు కానుకుని నిలబడిన కపాళి నెమ్మదిగా అన్నాడు.

"ఎక్కడా దర్శనభాగ్యాలు లేవు. ఏం చేస్తున్నారో ఈ మధ్య ?"

యమదూత మందహాసం చేస్తూ సమాధాన మిచ్చాడు.

"ఒకసారి మంథరను చూడడానికి భవానీపురం వచ్చాను. కాని వెనుకటి చోట నాకెవరూ కనిపించలేదు."

"ఇల్లు మారాం లెండి. మీలాంటివారి సహాయం వల్ల మంథరగారికేమీ కొదవలేకుండా పోయింది. మరొక పెద్ద భవనాన్ని అద్దెకు పుచ్చుకుంది," కపాళి అన్నాడు.

అందుకనే ఇప్పుడు నా కంటికగపడకుండాపోయారు," అన్నాడు యమదూత పరిహాసంగా.

"అలా అనకండి. మీకోసం మంథర నిత్యం కలవ రిస్తూనే ఉంటుంది. ఈ మధ్య మరీను. యమదూత గారు ఎక్కడ కనిపించినా సరే వెదకి వెంటనే తీసుకు రమ్మని గొడవ చేసింది. తప్పనిసరి పరిస్థితిలో బయలుదేరాను. కాని ఎక్కడా మీ జాడలేదు. చివరికి విసిగి విసిగి ఈ ప్రాంతానికి వచ్చాను. ఇందాక చెట్టు దగ్గర దాగి ఉండగా మిమ్మల్ని చూశాను. తర్వాత మిమ్మల్ని అనుసరించాను," అన్నాడు కపాలి.

యమదూత మాట్లాడలేదు. అతని మనస్సును ఏవో అనుభూతులు, ఆలోచనలు ఆవరించాయి.

"ఏమిటాలోచిస్తున్నారు? ఒకసారి మీరు తప్పక భవానీపురం రావాలి," అన్నాడు కపాలి ప్రాధేయపూర్వకంగా.

"సరే," అన్నాడు చివరికి యమదూత అంగీకార సూచకంగా తల ఊపుతూ.

ఇద్దరూ అక్కడినించి త్వరత్వరగా భవానీ పురానికి బయలుదేరారు.

"ఏమిటంత పని నాతో మంథరకు?" దారిలో యమదూత అడిగాడు.

"ఆ సంగతి నేను చెప్పాలా?" అని ప్రశ్న రూపంలోనే సమాధాన మిచ్చాడు కపాలి.

"రోజులు బాగుండలేదు. ఎవరు చూసినా నా మీద కాలుదువ్వేవారే. చాలమంది కొత్త శత్రువు లేర్పడ్డారు," అన్నాడు యమదూత విచారాన్ని సూచించే కంఠస్వరంలో.

కపాళి అందుకేమీ సమాధాన మివ్వలేదు. యమదూత అతని వంక ఓసారి చూసి మౌనం వహించాడు. మంథర తనను అనేక విధాలుగా మోసగించింది. అయినా తన కింకా ఆమెమీదిమోజు పోలేదు. ఈ విధంగానే తాను బలహీనులకు సైతం లొంగిపోవలసి వస్తోంది. యమదూత ఆలోచిస్తూ నడవ సారంభించాడు.

## 3

మంథర భవనం అంత విశాలంగా లేకపోయినా మరీ చిన్నదికాదు. తర్వాత చాలా రోజులికి మహామాయ సాయంతో ఆమె నిర్మించుకున్న భవనంతో పోల్చి చూస్తే ఇప్పటి భవనం చాలా అల్పమైనదిగానే కనిపిస్తుంది.

మంథర యమదూతను వశపరచుకుని అతనితో ఎన్నో దుష్కార్యాలు చేయించింది. ఆమె మాటలను పిచ్చిగా నమ్మడంవల్లనే అతను రుద్రదేవుడిని శత్రువుగా భావించాడు. ఆ కారణంగా రుద్రదేవుడే పని తలపెట్టినా భేదభావంతో చూశాడు. చివరికి తాను చేయరాని ఘోరమైన పనిని చేశాడు. రణధీర్‌ను చంపి అందరి దృష్టిలోను అపరాధిగా నిర్ణయించబడ్డాడు.

ఇది ఇలా ఉండగా మరో విపరీత సంఘటనకూడా జరిగింది. మంథర యమదూత భార్యను అపహరించి ఆమె స్థానాన్ని మారువేషంలో తా నాక్రమించింది. చివరికి అతని ద్వారా స్వర్ణగ్రంథాన్ని సంపాదించింది. స్వర్ణగ్రంథం సంపాదించవలసిందిగా ఆమెను ప్రోత్సహించింది మంత్రి

సాధు. దాని ద్వారా భూగృహం రహస్యాలన్నీ గ్రహించ వచ్చుననీ, తద్వారా రాజును తోసి రాజని తాను గద్దె నెక్కవచ్చునీ అతను పన్నాగం పన్నాడు.

ఎలాగైతేనే మంథర యమదూత ద్వారా నరేంద్ర మహా రాజు భవనంలోంచి స్వర్ణగ్రంథాన్ని తెప్పించుకుంది. అయితే ఆ గ్రంథాన్ని మంత్రి సాధు చేతి కప్పగించడం ఆమెకు వీలుపడలేదు. యమదూత ద్వారా తాను సంపా దించిన స్వర్ణగ్రంథాన్ని మంత్రికిద్దామనుకునే సమయానికి రాజ్యంలో అనేక మార్పులు సంభవించాయి. రఘువీర్ గారి వివాహం కావడం, మహామాయ ఆయనకు రాణికావడం, ఆయన మహారాజుగా పట్టాభిషిక్తుడు కావడం ముఖ్యమైన మార్పులు.

ఈ మార్పుల్ని మనస్సులో పెట్టుకుని మంథర మహా మాయతో స్నేహం చేసింది. స్వర్ణగ్రంథాన్ని గురించి ఆమెకు తెలియచేసింది. దాని నెలాగైనా సంపాదించి తెచ్చి స్తాననీ, అందుకు పెద్ద మొత్తం బహుమతిగా కావాలనీ మంథర ఆమెను కోరింది. మహామాయ అందు కంగీక రించింది.

ఇప్పుడు వర్ణించబోయే సంఘటనకు ముందూ వెనకా జరిగిన విషయాలివి. యమదూతకు మంథర తన నానేక విధాల మోసగించిందని తెలిసినా అతనామె పట్ల కటువుగా ప్రవ ర్తించలేకపోతున్నాడు. మంథర అంటే అతనికేమీ భయం లేకపోయినా, ఆమె అంటే ఒక విధమైన ఆప్యాయత అతని కుంది.

మంథర ధనంకోసం ఏపని చెయ్యడానికయినా సిద్ధపడే స్త్రీ తన తెలివితేటలనన్నిటిని అందుకోసమే ఆమె ఉపయోగిస్తుంది. తనకు కావలసిన ధనం కోసం తనను పూర్తిగా నమ్మిన వాళ్ళను సైతం ఆమె మోసగించగలదు.

యమదూత అలా మోసగింపబడిన వాళ్ళలో ఒకడు. అయినా అతని కింకా ఆమె మీది వ్యామోహం పోలేదు. మంథర తనకోసం కలవరిస్తున్నదని కపాళి చెప్పగానే యమదూత గడచిన ఘటనలనన్నిటిని పూర్తిగా మరచిపోయాడు. ఆమె తిరిగి తనను మోసగించడానికే పిలిపిస్తున్నదన్న సంగతి అతని మనస్సుకు తట్టనే లేదు. తిన్నగా కపాళితో పాటు ఆమె దగ్గరకు వెళ్ళి వ్రాలాడు.

యమదూతను సాదరంగా ఆహ్వానించిన మంథర ఒక గదిలో అతనిని కూర్చోబెట్టింది. అప్పటివరకు తనతో మాట్లాడుతున్న మంత్రి సాధును, బికారిని యమదూత వస్తున్నాడని తెలియగానే మరొక గదిలోకి పంపించింది.

''చాలా కాలానికి దర్శన భాగ్యం లభించింది. అసలు నన్ను పూర్తిగా మర్చిపోయినట్టున్నారు,'' మంథర క్రీగంట యమదూత వంక చూస్తూ అంది.

ఆమె చూపు యమదూతను పరవశం చెయ్యగా అతను చిరునవ్వు నవ్వుతూ నెమ్మదిగా అన్నాడు.

''అన్ని విషయాలూ నేను కపాళితో చెప్పాను.''

''నాతో కూడా చెప్పవచ్చుగా.''

"పెద్ద చెప్పేదేముంది? ఒకసారి నిన్ను చూడడంకోసం భవానీపురం వచ్చాను. పాత ఇంట్లో నువ్వు కనిపించక పోవడంతో నిరాశ చెంది వెళ్ళిపోయాను."

"పాపం. చాలా కష్టపడినట్టున్నారు. నేను ఇల్లు మారిన సంగతి మీకు తెలియ చెయ్యాలని ఎంతగానో ప్రయత్నించాను. కాని మహానుభావుల జాడ తెలిస్తేనా! కపాలిని మీకోసం పంపాను. కాని ఎప్పుడు తిరిగి వచ్చినా అతను యమదూత కనిపించలేదని చెప్పడమే! అంతటితో నేనూ నిరాశ చెందాను. ఆయన నన్ను మరచిపోయారేమో అనుకుని ఊరుకున్నా. చివరికీ రోజున ఊడిపడ్డారు," ఆమె పరిహాసంగా అన్నట్టుంది.

"సరే. జరిగిందేదో జరిగిపోయింది," అన్నాడు యమ దూత ఓసారి నిట్టూర్చి.

"మరి విశేషాలేమిటో చెప్పండి," అంది మంథర.

యమదూత రుక్మిణి తనను బంధించడం దగ్గరినించి జరిగిన సంఘటనలను గురించి ఆమెకు చెప్పాడు.

"ఇవన్నీ వింటూంటే మీరు మీ జీవిత చరిత్ర రాసు కోడం అవసరమేమోననిపిస్తోంది నాకు," అంది మంథర.

"నువ్వు వ్రాయమంటే వ్రాయడానికి సిద్ధంగా ఉన్నాను." యమదూత అన్నాడు.

"మళ్ళీ అనుమానం దేనికి? మీరు మీకోసమైనా మీచరిత్ర వ్రాసుకోడం మంచిది," అంది మంథర.

"అలాగే రాస్తాను. నా రహస్యాలు నీకు తెలియనివే మున్నాయి కనక," అన్నాడు యమదూత.

"రాసింతర్వాత దాన్నొకసారి నా కివ్వండి. మీరు స్వహస్తంతో రాసుకొన్న మీ గాథ చదవాలని నాకు చాలా కుతూహలంగా ఉంది," అంది మంథర చివరికి.

ఇంతలో ఒక దాసి ఫలహారపు పళ్ళెరంతో అక్కడ ప్రత్యక్షమైంది.

'అక్కడ ఉంచి వెళ్ళిపో,' అని దాసిని అజ్ఞాపించింది మంథర. దాసి మాట్లాడకుండా పళ్ళెరం అక్కడ ఉంచి వెళ్ళిపోయింది.

యమదూత పళ్ళెరాన్ని ముందుకు లాక్కోబోయే సమయానికి ఎవరో తలుపుతోసిన చప్పుడైంది. ఇద్దరి చూపులు అకస్మాత్తుగా తలుపువైపు తిరిగాయి. కాని అక్కడెవరూ కనిపించలేదు. గాలికి తలుపు కదలి ఉంటుందనుకుంటున్న సమయంలో చిన్న కత్తి ఒకటి దూసుకువచ్చి యమదూత ముందు వ్రాలింది.

యమదూత కంగారుగా అది వచ్చినవైపు చూశాడు. కిటికీలోంచి అది వచ్చిందని అతను సులభంగా గ్రహించాడు. వెంటనే కిటికీ దగ్గరకు దూకాడు. కిటికీలోంచి తన తీవ్రమైన చూపుల్ని బయటికి పరుగెత్తించాడు.

ఎవరో ఒక వ్యక్తి ప్రధాన ద్వారంలోంచి బయటికి పరుగుతియ్యడం అతను చూశాడు. అయితే ముఖం తన కెదురుగా లేకపోవడంచేత అతనెవరైందీ గుర్తు పట్టడానికి వీలుకలగలేదు.

యమదూత వెనక్కి తిరిగి తలుపు నెట్టుకుని బయటకు పరుగు తియ్యబోయాడు. కాని అకస్మాత్తుగా కాలి కేదో

అడ్డుతగలడంతో తల్ల క్రిందులుగా పడ్డాడు. ఆ క్షణంలో కాలికి తగిలిందేమిటో కూడా చూసుకోకుండా ఆతురతకొద్దీ యమదూత లేచి ప్రధాన ద్వారంవైపు పరుగుతీశాడు.

కాని తీరా ద్వారం దాటి వెలుపలికి వెళ్లి చూసేసరికి ఎవరూ అతని కంటపడలేదు. ఆ వ్యక్తి దగ్గర్లో ఉన్న ఏదో సందులోదూరి ఉంటాడు. ఇక అతనికోసం ముందుకు వెళ్ళి కూడా లాభంలేదని యమదూత వెనక్కి తిరిగాడు. తలుపు దగ్గరకు వచ్చి కాలికి తగిలిందేమిటో అని అటూ ఇటూ పరీక్షించి చూశాడు కాని ఏమీ కనిపించలేదు. ఆశ్చర్యంగా గదిలోకి అడుగుపెట్టాడు.

మంథర ఏదో ఉత్తరం చదవడం అతని కంటపడింది.

"ఏమిటది?" ఆతను మంథరను ప్రశ్నించాడు.

"ఈ కత్తి కొక ఉత్తరం వ్రేలాడగట్టి ఉంది. అది ఎవరికో ఏమీ రాసిలేదు. ఇంటి యజమానురాలిని నేనే కనక ఉత్తరం నాకే ననుకున్నాను. విప్పి చదవబోతు న్నాను ఇంతలో మీరు వచ్చారు. ఈ ఉత్తరం నాకు కాదు; మీకు," అంది మంథర సమాధానంగా.

యమదూత కంగారుగాను, ఆతురతగాను ఉత్తరాన్ని అందుకున్నాడు. రెండు పంక్తులు చదివాడో లేదో ముఖం రంగు మారిపోసాగింది. ఒక్కసారి అతని కళ్లు జేవురించాయి

"ఈ ఉత్తరం నువ్వు చదివావా? నిజం చెప్పు." యమ దూత మంథరను గద్దించి అడిగాడు.

"చదవలేదు. నా మాట నమ్మండి. చదవబోతుండగా మీరు వచ్చారు. అందులో ఏమున్నదీ నాకు తెలియదు," మంథర వినయంగా అంది.

యమదూత చూపులు ఇంకా అక్కడే పడి ఉన్న కత్తి మీదకి తిరిగాయి.

"ఈ కత్తి ఎవరిదో నీకేమైనా తెలుసా ?" యమదూత ఆమె నడిగాడు మళ్ళీ.

"తెలియదు," ఆమె ముక్తసరిగా సమాధాన మిచ్చింది.

"మీ భవనం ప్రధాన ద్వారం దగ్గర ఎవరూ కాపుండరా ?" అతను మళ్ళీ అడిగాడు.

"నేనంత ధనవంతురాలిని కాదు. ఆ ద్వారం దగ్గర కాపుండడంకోసం ఒకతనిని పెట్టాను. అతను రాత్రిపూట అక్కడే ఉంటాడు. పగలు ఏవో పనులమీద తిరుగుతుంటాడు." అంది మంథర.

యమదూత కాసేపు ఆలోచిస్తూ మౌనం వహించాడు. తర్వాత ఓసారి మంథరవంక తీక్షణంగా చూసి అన్నాడు.

"ఈ ఉత్తరాన్ని పంపించెవరో నిజంగా నీకు తెలియదు కదూ ?"

"తెలియదండి. నా మాటమీద మీకు నమ్మకం లేదన్న మాట. నేను మీ కంటికి అబద్ధాలు చెప్పేంత నీచురాలినిలా కనిపిస్తున్నానా ?" అంది మంథర దుఃఖాన్ని సూచించే కంఠంతో.

"నా అనుమానం కొద్దీ నే నడుగుతున్నాను కాని, నీ మీద నమ్మకంలేక కాదు," యమదూత అన్నాడు.

మంథర తలవంచుకుంది. ఏమీ మాట్లాడలేదు.

"ఈ ఇంటిలో ఇప్పుడు నువ్వు, కపాళి, దాసీలు, నౌకర్లు కాక మరెవరైనా ఉన్నారా?" యమదూత ఆమె వంక చూస్తూనే అడిగాడు.

ఈ ప్రశ్న విన్న మంథర ముందు కొంచెం కంగారు పడింది. అయినా తన కంగారును యమదూతకు కనిపించకుండా అణచుకుని జవాబిచ్చింది.

"మీ అనురాగం మా మీదున్నంతకాలం... ఇక్కడి కెవరూ అడుగుపెట్టరు."

యమదూత ఇంకేమీ అడగలేదు. ఆలోచిస్తూ లేచి నిలబడ్డాడు. ఉత్తరాన్ని మడచి ఎక్కడో దాచాడు. ఆ కత్తిని చేతిలోకి తీసుకుని మళ్ళీ ఓసారి దాని వంక పరీక్షగా చూసి తర్వాత దానిని కూడా భద్రపరిచాడు.

"ఇక్కడ నేను ఎక్కువ సేపుండడం శ్రేయస్కరం కాదు. వీలు చూసుకుని మళ్ళీ ఎప్పుడైనా వస్తా," అంటూ అక్కడి నించి బయదేరాడు.

యమదూత ప్రధాన ద్వారం దాటి వెళ్ళిపోవడం గమనించిన మంథర కపాళిని ద్వారం దగ్గర కాపుండమని నియోగించి తాను సాధును కలుసుకోడానికి వెళ్ళింది.

ఆమెను చూడగానే సాధు, బికారి ఆనందంగా చిరునవ్వు నవ్వారు.

"మన ప్రయత్నం నెరవేరిందనే చెప్పవచ్చు. ఆ ఉత్తరాన్ని చూసి యమదూత చాలా కంగారుగా పడ్డాడు," మంథర అంది.

"ఇంతకూ అతను వెళ్ళిపోయాడా ?" సాధు అడిగాడు.

"ఔను. అతను వెళ్ళింతర్వాతే నేనిటు వచ్చాను," ఆమె సమాధాన మిచ్చింది.

"అయితే వెంటనే రెండు గుర్రాలను సిద్ధం చేయించు," సాధు అన్నాడు.

మంథర ఆ గదిలోంచి బయటికి వచ్చింది. సాధు, బికారి కూడా ఆమె ననుసరించారు. ఆమె ఆజ్ఞ ప్రకారం నౌకర్లలో ఒకడు రెండు గుర్రాలను సిద్ధంచేసి తెచ్చాడు.

సాధు, బికారి గుర్రాలమీద కెక్కారు. మరుక్షణంలో మంథర దగ్గర సెలవు తీసుకుని తమ గుర్రాల నదలించారు.

## 4

మంథర భవనంలోంచి బయటికి వచ్చిన యమదూత కాసేపక్కడ నిలబడి అటూ ఇటూ పరికించి చూశాడు. కాని ఎవరూ అతని కంట పడలేదు. నెమ్మదిగా ఆలోచిస్తూ అతను ప్రయాణం ప్రారంభించాడు.

రుద్రదేవుడి దగ్గరికిగాని లేదా బాబాజీ దగ్గరికిగాని వెళ్ళాలని అతని ఉద్దేశం. తనకు అందించబడిన ఉత్తరాన్ని గురించి ఆలోచిస్తున్న కొద్దీ అతనికి రుద్రదేవుడిమీద కోపం మిన్నుముట్ట సాగింది.

ఒక ప్రక్క ఒక రకమైన భయం, మరో ప్రక్క అంతులేని ధైర్యం ఒకదాని నొకటి ఓడించుకోడానికి పోటీపడుతున్నాయి. అతని మనస్సు ఆలోచనల్లోంచి ఎంతకూ తేలుకోలేక పోతోంది.

రుద్రదేవు డింత మోసంచేస్తాడని అత నాశించలేదు. ఇంత ప్రత్యక్షంగా తనకు ఉత్తరం పంపడం, అందులోనూ తనకు సంబంధించిన రహస్య విషయాలను వెల్లడిచేయడం తనకు సవాలుకాక మరేమిటి?

ఊరుదాటి నది ఒడ్డును చేరుకున్నాడు యమదూత. చల్లనిగాలి శరీరాన్ని మరపింప చేస్తూ నీటిమీదినించి వీస్తోంది. ఎదురుగా ఉన్న అపారజలరాశి అతనిలో ఆనంద తరంగాలను రేపుతోంది.

కాసేపు తన కష్టసుఖాలను మరచి యమదూత నదినీటి వైపు చూస్తూ మంద మందంగా అడుగులు వేస్తూ నడవ సాగాడు. ఒడ్డున విరివిగా పెరిగి ఉన్న చెట్లు కంటికి పచ్చగా, ఇంపుగా కనిపిస్తున్నాయి.

నెమ్మదిగా నడుస్తున్న యమదూత వెనక్కి చూడడమే లేదు. అతనసలు ముందుకుకూడా చూడడంలేదు. చూపు నీటిమీద ఉంది. మనస్సు హాయిననుభవిస్తోంది.

ఆ ప్రశాంత సమయంలో ఎవరో ఇద్దరు వ్యక్తులు అక స్మాత్తుగా వెనకనించి అతనిమీదకి దూకడం, అతను తేరుకునేలోగా అతనికి మత్తుమందు వాసన చూపించడం జరిగింది.

యమదూత స్పృహాకోల్పోగానే ఆ ఇద్దరూ అతనిని తీసుకుని నది ఒడ్డునించి క్రిందకి దిగి అడవిలో ప్రవేశించారు. కొంచెం దూరాన చెట్లకు కట్టివేసి ఉన్న గుర్రాలను సమీ పించగానే ఇద్దరిలో ఒకతను యమదూతను తన గుర్రంమీద ముందు కూర్చోబెట్టాడు.

గుర్రాలను చెట్లనుండి విప్పి ఇద్దరూ వాటిమీద కెక్కి ప్రయాణం ప్రారంభించారు. రెండు గుర్రాలూ తిన్నగా భూగృహం వైపు సాగిపోయాయి.

యమదూతకు తెలివి వచ్చేసరికి అతనొక గదిలో పడుకో బెట్టబడి ఉన్నాడు. నెమ్మదిగా కళ్లు తెరచి అతను గది నాలుగు వైపులా చూశాడు. ఎదురుగా మంత్రి సాధు కనిపించడంతో అతని ఆశ్చర్యానికి మేరలేకపోయింది.

"నేనిక్కడికెలా వచ్చాను," యమదూత మంత్రి వంక చూస్తూ ప్రశ్నించాడు.

"చాలా విచిత్రమైన ఘటన జరిగింది," మంత్రి అన్నాడు.

యమదూత లేచి మంత్రి కెదురుగా ఉన్న ఆసనంలో కూర్చున్నాడు.

"ఏం జరిగింది?" ఆతురతగా అడిగాడు.

"మా భటులు కొందరు రాచకార్యంమీద భవానీపురం వెళ్ళి తిరిగి వస్తుండగా మిమ్మల్ని ఎవరో ఇద్దరు వ్యక్తులు స్పృహలేని స్థితిలో ఎత్తుకు పోతుండగా చూశారు. వాళ్లు మీ దుస్తుల్లోంచి ఏదో ఉత్తరాన్ని బయటికిలాగి దానిని తస్కరించడానికి చూస్తున్నారట. ఇదంతా గమనిస్తున్న మా భటులు వాళ్ల నడ్డగించి ఆ ఉత్తరాన్ని స్వాధీనం చేసుకుని మిమ్మల్నిక్కడికి తీసుకువచ్చారు. నేను మీకు స్పృహ తెప్పించాను. ఇదీ సంగతి," అన్నాడు మంత్రి సాధు.

'ఆ ఉత్తరం ఇప్పుడెక్కడుంది?" యమదూత మరింత ఆతురతగా అడిగాడు.

మంత్రి మందహాసంచేస్తూ తన దుస్తుల్లోంచి ఒక ఉత్త రాన్ని బయటికి లాగాడు. ఆ మందహాసంలోని భావాన్ని గ్రహించిన యమదూత కొంత కుంచించుకు పోయాడు.

"ఈ ఉత్తరాన్ని మీరు చదివారా ?" అని అడిగాడు.

"ఆతురత కొద్దీ చదివి చూశాను. అయినా ఇందులో సంగతి నా కిదివరకు తెలిసిందేగా! అయితే ఇదివరకు కొంచెం అనుమానం, ఇప్పుడు రూఢి. అంతే," అన్నాడు మంత్రి.

"ఇంతకీ ఇప్పుడు నే నెక్కడున్నట్టు ?" యమదూత విషయాన్ని మారుస్తూ అన్నాడు.

"భూగృహంలోని నా గదిలో," మంత్రి గంభీరంగా సమాధానమిచ్చాడు.

యమదూత ఆసనంలోంచి లేచాడు.

"ఇక వస్తాను. మీ భటులు నాకు చేసిన సహాయానికి ధన్యవాదాలు. నా ఉత్తరం నాకిస్తే ఆనందిస్తాను," అన్నాడు.

"తొందరపడకుండా కూర్చోండి. ఈ ఉత్తరం నా చేతి కిలాగో చిక్కింది. దీనిని నేను మీ కిచ్చివేసినా దీనిలో విషయాలు నేను తెలుసుకున్నానుగదా! ఇకపోతే నన్ను శత్రువుగా చూడనక్కరలేదు. నాకు కావలసిన సహాయం చేసి పెడితే నేను మీకు తగిన సాయం చేస్తాను."

"నావల్ల ఏం సహాయం జరగాలో చెప్పండి."

"పెద్ద ఏమీ లేదు. ఈ మధ్య మహారాజు గారికి వ్యతిరేకంగా నగరంలో కొందరు ఒక ముఠాగా చేరి అల్లర్లు, హత్యలు చేస్తున్నారని విన్నాను—"

సాధు పూర్తి చెయ్యకముందే యమదూత అన్నాడు.

"ఆ ముఠాకి మీరే నాయకులని వినికిడి."

మంత్రి కంగారుపడుతూ అన్నాడు. "మీరేదో పొరపాటు అభిప్రాయంలో ఉన్నారు."

"లేనిపోని విషయాలన్నీ నాకు చెప్పకండి. ఆ ముఠా విషయం, మీ విషయం కొంత కాకపోతే కొంతయినా నాకు తెలుసు. మీరు చెప్పదలచుకున్నదేదో నాకు సూటిగా చెప్పండి," అన్నాడు యమదూత కొంచెం కటువుగా.

"సరే వినండి. సమరసింహుడు మీకు తెలుసుకదూ!"

"తెలియకే! అతను మీకు అన్ని విషయాలలోను అడ్డొస్తున్నాడంటారు. అయితే అతనిని రహస్యంగా హతమార్చే ఉపాయం ఆలోచించండి," అన్నాడు యమదూత.

"మీరీమాట నిజంగానే అంటున్నారా?"

"ఔను."

"మీకూ, అతనికీ ఏమైనా శత్రుత్వం ఉందా?"

"ఇదివరకేమీ లేదుగాని ఈమధ్య అతను నావిషయాలలో కూడా జోక్యం కలిగించుకుంటున్నాడు."

"అదే నాకు బాధ కలిగిస్తున్న విషయం. అతను నిజానికి భూగృహాధిపతి. భూగృహానికి సంబంధించిన రహస్య విషయాలు అతనికి తెలిసినంతగా మరెవరికీ తెలియవు.

అతను నా ముఠాకు సంబంధించిన వివరాలు సంపాదించ డానికి ప్రయత్నిస్తున్నాడు. నామీద అతనికి అనుమానంగా ఉంది కూడా. అయితే అతనిని ప్రత్యక్షంగా ఎదుర్కోగల శక్తి సామర్థ్యాలు నాకు లేవు. అందుచేత నేను భయపడి పోతున్నాను."

"అతను ఒకసారి నన్ను కూడా ఎదిరించాడు. అంతటి బలవంతుడు మరొకడు లేడంటే నమ్మండి."

"మీకూ అతనికీ పోరాటం జరిగిందన్నమాట! ఎప్పుడు?"

"భూగృహం దగ్గరలోనే. నేను రణధీర్ భార్య రుక్మిణిని వెంటాడుతూ వచ్చాను. అతనామెను కాపాడడం కోసం నాతో తలపడ్డాడు."

"రుక్మిణి ఇంకా బ్రతికే ఉందా?" ఆశ్చర్యంగా అడి గాడు సాధు.

"ఔను."

"అయితే ఆమె చనిపోయినట్టు ప్రచారం జరిగిందన్న మాట."

"అంతే. ఇలా చేయించింది బాబాజీ అని నాకు అను మానం గా ఉంది."

"బాబాజీకూడా ఈ విషయంలో వ్రేలుపెట్టాడంటారా?"

"అలాగే అనిపిస్తోంది నాకు."

"ఆయనకు మీకు బాగా స్నేహమని విన్నాను."

"నేనూ అలాగే అనుకుంటూ వచ్చాను."

మంత్రిసాధు మాట్లాడలేదు. యమదూత మళ్ళీ వెంటనే అన్నాడు.

"నేని క్కడ అనవరతంగా కూర్చున్నందువల్ల ప్రయో జనం లేదు. నావల్ల ఏం సహాయం జరగాలో చెప్పండి."

"సమరసింహుడు నాకు అడ్డు తగలకుండా చెయ్యాలి."

"అతనిని మాతమార్చమంటారు ; అంతేగా."

"ఔను. అందుకు మీ రొక్కరే సమర్థులని నా నమ్మకం."

"సరే. ఆ పని చెయ్యడానికి శక్తికొలది ప్రయత్నిస్తాను. అందుకు ప్రతిఫలంగా మీరు నాకు చెయ్యగల సాయ మేమిటి ?"

"మీరు ఏది కోరితే అది నా శక్తి కొలది చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాను."

యువరాత ఒక్కక్షణం ఆలోచించి అన్నాడు.

"నాతో తలపడిన సమరసింహుడు చివరికి రుక్మిణిని తన వెంటపెట్టుకుని భూగృహంలో ప్రవేశించాడు. ఆమె వెంట ఆమె సహాయకురాలు కూడా ఉంది. ఆ ఇద్దరినీ సమర సింహుడు భూగృహంలోనే ఎక్కడో దాచి ఉంటాడని నా నమ్మకం. రుక్మిణిని, ఆమె సహాయకురాలిని నా కెలాగైనా అప్పగించాలి."

"అతను వాళ్ళను భూగృహంలోనే దాచాడని మీకు నమ్మకమా ?" మంత్రి అడిగాడు.

"ఔను."

"అయితే నేను మీకీ విషయంలో సాయపడతాను. మీరూ నాకు తప్పక సాయం చెయ్యాలి."

"అలాగే. నేను వెళ్తాను. ఇక్కడ ఎక్కువసేపు ఉండి ప్రయోజనంలేదు," అన్నాడు యమదూత.

మంత్రిసాధు తన దగ్గర ఉన్న ఉత్తరాన్ని యమదూత కిచ్చాడు. అతనిని తన గదిలోంచి భూగృహం బయటిదాకా సాగనంపి వెనక్కి తిరిగి వచ్చాడు. యమదూత అక్కడి నించి తన గుహవైపు సాగిపోయాడు.

## 5

మంత్రి సాధు యమదూతను సాగనంపగానే తన గది లోకి వెళ్ళిపోయాడు. అతని మనస్సులో రకరకాల ఆలోచనలు మెదలుతున్నాయి. ఎలాగో యమదూత సాయంవల్ల సమరసింహుడిని మట్టుబెట్ట గలిగితే తనకిక ఎదురుండబోదన్న మాట.

ఈ సందర్భంలో తాను యమదూతకు కూడా అతను కోరిన ప్రకారం సాయంచెయ్యడం అవసరం. రుక్మిణిని సమరసింహుడు ఎక్కడ దాచాడో ముందు తాను తెలుసు కోవాలి.

ఈ ఆలోచన కలగగానే సాధు కొంచెం గట్టిగా చప్పట్లు చరిచాడు. కాసేపటిలో ఒక భటుడు వచ్చి ఎదురుగా నిలబడ్డాడు.

"బికారి ఎక్కడ ఉన్నాడు ?"

"చూడలేదండి—రమ్మని చెప్పమంటారా ?"

"కనిపిస్తే ఓసారి వెంటనే రమ్మని చెప్పు. అవసరమైన పనుంది" అన్నాడు మంత్రి.

భటుడు వెళ్ళిపోయాడు. సాధు తాను చేయవలసిన పనులను గురించి ఆలోచిస్తూ ఉండిపోయాడు.

కొంత సేపటికి బికారి ఆ గదిలో ప్రవేశించాడు. మంత్రికి నమస్కారంచేసి ఎదురుగా ఉన్న ఒక ఆసనంలో కూర్చున్నాడు.

"ఏదో అవసరమైన పనిమీద కబురు చేసినట్టున్నారు," అతనన్నాడు.

"ఔను. అది చాలా అవసరమైన పనే. యమదూత నేను చెప్పినదాని కంగీకరించాడు. అందుకు ప్రతిఫలంగా అతనికి మనమొక సాయం చెయ్యవలసి ఉంది."

"అది కష్టమైన పని కాదుగదా," అన్నాడు బికారి.

సాధు లేచి అతని చెవిలో ఏవో రహస్యాలు చెబుతున్నట్టు గుసగుసలాడాడు. బికారి ఇంకేమీ మాట్లాడకుండా గదిలోంచి వెళ్ళిపోయాడు.

బికారి తిరిగి వచ్చేసరికి సాధు రఘువీర్ మహారాజు వివాహానికి సంబంధించిన ఆలోచనల్లో మునిగిపోయి ఉన్నాడు. బికారి లోపలికి రాగానే ఏమిటి సంగతన్నట్టుగా అతని వంక చూశాడు.

బికారి సాధు చెవిలో సమాధానంగా ఏదో చెప్పాడు. ఆ వెంటనే ఇద్దరూ బయలుదేరారు. కొంత దూరం వెళ్ళింతర్వాత బికారి ఆగిపోయాడు. అతనిని ఇక్కడే ఉండమని చెప్పి సాధు ముందుకు సాగాడు.

సాధు తిన్నగా సమరసింహుని గదివైపు వెళ్ళాడు. కాని అతనక్కడ ఉన్న జాడలేదు. వెంటనే వెనక్కి తిరిగి బికారి ఆగిపోయిన చోటికి వచ్చాడు. ఇద్దరూ రహస్యంగా ఏం మాట్లాడుకున్నారో తెలియదు. కాని బికారి హడావిడిగా ఎక్కడికో వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిన కాసేపటికి సాధు భూగృహంలో అడుగున ఉన్న గదులవైపు బయలుదేరాడు. క్రింద ఉన్న ఆ గదుల వైపు చూస్తూ నడుస్తున్న అతనికి ఒకచోటినుండి అకస్మాత్తుగా ఏవో మాటలు వినిపించసాగాయి. సాధు అక్కడ ఒక్క నిమిషం ఆగి ఆ మాటలు వినడానికి ప్రయత్నించాడు. స్వరాన్నిబట్టి మాట్లాడుకుంటున్నది స్త్రీలని అతను గ్రహించాడు.

ఆ గది తలుపులు లోపలి ప్రక్క బంధించబడి ఉన్నాయి. మంత్రి ఆ తలుపుల్ని నెమ్మదిగా తట్టాడు.

"ఎవరది?" లోపలినించి ప్రశ్న వినిపించింది.

"సమరసింహుడు పంపగా వచ్చాను," మంత్రి సమాధానమిచ్చాడు.

ఆ మరుక్షణంలో గదితలుపులు తెరచుకున్నాయి. లోపల ఉన్న రుక్మిణిని, ఆమె సహాయకురాలిని చూశాడు మంత్రి.

తామెరుగని ఒక కొత్తవ్యక్తిని చూడగానే రుక్మిణి ముందు కంగారుపడింది. కాని సమరసింహుడు తమతో ఇక్కడికి తాను, తన మిత్రులు తప్ప ఎవరూ రాలేరని చెప్పాడు. ఆ ధైర్యంతో ఈ వ్యక్తి సమరసింహుడి మిత్రుడై ఉంటాడని భావించిందామె.

"ఎవరు మీరు?" ఆమె అడిగింది.

"నన్ను సమరసింహుడు పంపాడు. అతను నామిత్రుడు."

"ఆయన మీ ద్వారా ఏదైనా కబురుపంపారా?"

"లేదు. అతను నన్ను వేరే పనిమీద పంపాడు."

"ఏమిటది?"

"ఇక్కడినించి మిమ్మల్ని మరొక సురక్షిత స్థానానికి మార్చవలసిందిగా ఆయన నన్ను కోరాడు."

రుక్మిణి కొంచెం ఆశ్చర్యంగా అడిగింది.

"ఆయన మమ్మల్ని ఇక్కడే ఉండమని చెప్పి వెళ్ళారే! ఇంతలోనే మళ్లీ మిమ్మల్ని పంపారా?"

"ఔను. అతను వేరే పనిమీద మరొక చోటికి వెళ్లాడు. అక్కడ పని చూసుకు తిరిగిరావడానికి చాలా రోజులు పట్టవచ్చు. అందాకా మీ ఇద్దర్నీ కాపాడవలసిన బాధ్యతని నామీద వదలి వెళ్ళాడు. మిమ్మల్ని ఎక్కడ ఉంచిందీ చెప్పి అక్కడినించి మరొక చోటికి తీసుకు వెళ్ళవలసిందిగా నన్ను కోరాడు. అందుకే నేనిక్కడికి వచ్చాను."

రుక్మిణి కాసేపు మౌనంగా ఆలోచించింది. తరువాత తన సహాయకురాలివంక ప్రశ్నార్థకంగా చూసింది. సహాయకురాలికి కూడా ఏమీ తోచలేదు. ఇతను తమ మిత్రుడో కాదో తేల్చుకోవడం ఎలా? తానూ తన మిత్రులు తప్ప ఇతరులకీ స్థలం తెలియదని సమరసింహుడు చెప్పి ఉండడం చేత ఆమెకు కూడ ఎదటి వ్యక్తిమీద పెద్దగా అనుమానం ఏర్పడలేదు.

"సరే వెళ్దాం పదండి," అంది రుక్మిణి మంత్రితో.

అతను మరేమీ మాట్లాడలేదు. మౌనంగా వెనక్కి తిరిగాడు. వాళ్లిద్దరూ అతన్ని అనుసరించారు. వాళ్లను వెంటపెట్టుకుని మంత్రి కాసేపటిలో భూగృహాల సారం గంలోనుంచి బయటపడ్డాడు. భవనంలోంచి రెండడుగులు బయటికి వేయగానే ఎదురుగా మూడు గుర్రాలు కనిపించాయి.

"ఈ గుర్రాలు మనకోసమే నిలబడి ఉన్నాయి. ఎక్కండి," అన్నాడు మంత్రి.

"ఎంతదూరం వెళ్ళవలసి ఉంటుంది?" అని ప్రశ్నించింది రుక్మిణి.

"నేనుండే చోటికి వెళ్ళాలి. ఇక్కడిదాక వచ్చిం తర్వాత నేను తీసుకువెళ్ళిన చోటికి రాక తప్పదుగా!" అన్నాడు మంత్రి.

ఆ మాటకు రుక్మిణి కంగారు పడింది. అతని ముఖంవంక ఓసారి పరీక్షగా చూసింది. అతన్ని నమ్మడానికి వీల్లేక పోయినా అతనితోపాటు వెళ్ళక తప్పదిప్పుడు.

మూడు గుర్రాలూ వేగంగా యమదూత గుహవైపు బయలుదేరాయి. ఆ ప్రాంతం చేరుకోగానే మంత్రి యమదూత గుహవంక చూశాడు. కాని అక్కడికి తిన్నగా వీళ్లను తీసుకువెళ్లడం శ్రేయస్కరం కాదని భావించాడు.

ఆ కొండలబారులో చివర ఉన్న గుహలోకి ఆ ఇద్దరినీ తీసుకువెళ్లాడు మంత్రి సాధు

"ఇక్కడే కూర్చోండి. క్షణంలో తిరిగివస్తా," అంటూ అతను గుహలోంచి బయటికి వచ్చాడు.

అతను బయటికి రాగానే తన కెదురుగా వచ్చిన భికారి చెవిలో ఏదో చెప్పి ఎక్కడికో పంపాడతనిని. కాసేపక్కడే నిలబడి ఆ ఇద్దరినీ ఏం చెయ్యడమా అని ఆలోచించసాగాడు.

ఇంతలో భికారి తిరిగివచ్చి యమదూత గుహలో లేడని చెప్పాడు. సాధు మళ్ళీ గుహలో అడుగుపెట్టాడు. ఏం జరగబోతోందో అర్థంకాక రుక్మిణి, ఆమె సహాయకురాలు కంగారుపడసాగారు.

"భూగృహంలోంచి ఈ గుహలోకి తీసుకువచ్చారు మమ్మల్ని. ఇదే కొండలబారులో యమదూత గుహకూడా ఉంది. అతనికి మా విషయం తెలిస్తే......"

రుక్మిణి తన మాటలు పూర్తిచెయ్యకముందే మంత్రి సాధు వికటాట్టహాసం చేస్తూ అన్నాడు.

"మీ రిద్దరూ నిజానికి చాలా అమాయకులు. ఇలాంటి వాళ్ళను బంధించడం యమదూతకు కష్టంగా ఎలా కనిపించిందో నాకు బోధపడకుండా ఉంది."

అతని మాటలు సరిగా తెలియక రుక్మిణి అతనివంక ప్రశ్నార్థకంగా చూస్తూ నిలబడిపోయింది.

"సమరసింహుడు యమదూత ముఖ్య మిత్రులలో ఒకడు. మిమ్మల్ని యమదూత కప్పగించడంకోసమే అతనింత పన్నాగం పన్నాడు." అన్నాడు మంత్రి మళ్ళీ.

ఇంతటితో రుక్మిణి, ఆమె చెలికత్తెల మనసులలోని సందేహాలు తొలగిపోయాయి. తాము మోసగించబడినట్లు

గ్రహించారు. అయితే సమరసింహుడు తమకు మేలు చేసే వ్యక్తి అనే భావం ఇంకా వాళ్లలోంచి తొలగిపోలేదు.

"సమరసింహుడిలాంటి పనిచేసి ఉంటాడంటే మాకు నమ్మకం కలగడంలేదు," అంది రుక్మిణి

"మిమ్మల్ని తనంతగా నమ్మించాడు," అని మాత్రం ఊరుకున్నాడు మంత్రి.

ఇంతలో తమ కెదురుగా వస్తున్న సమరసింహుడి మీద అందరి చూపులూ పడ్డాయి. మంత్రి సాధు అతని వంక చూస్తూ కాసేపు స్తబ్ధుడై నిలబడిపోయాడు. రుక్మిణి, ఆమె సహాయకురాలు అతని వంక ఆశ్చర్యంగా, కొంత ఆనందంగా చూడసాగారు.

సమరసింహుడు గుహలోపలికి రాగానే మంత్రి సాధు మందహాసం చేశాడు. సమరసింహుడు చిరునవ్వు నవ్వలేదు కాని రుక్మిణి వంక, రెండవ ఆమె వంక ఓసారి చూశాడు.

"మీరు మరెక్కడికో వెళ్ళారని ఈయన చెప్పారు," రుక్మిణి అంది సమరసింహుడితో.

సమరసింహుడు ఈ మాటకు జవాబుగా మౌనంగా నవ్వడం చూసి రుక్మిణి సందేహపడింది. మంత్రి అన్నట్టు ఇతను కూడా యమదూత పక్షంలో వాడు కాదు కదా! ఇది నిజమే అయితే తమను బాగా మోసగించాడన్నమాట. బాబాజీ పేరు చెప్పి తమను పూర్తిగా లోబరచుకున్నాడు.

"మిమ్మల్ని ఎలాగో మాయోపాయంతో వశపర్చుకుని యమదూత కప్పగించడంకోసమే నేనిలా చేశాను. మీ శ్రేయోభిలాషిగా మిమ్మల్ని నమ్మించడంకోసమే నేను

యమదూతతో యుద్ధం కూడా చేశాను. చివరికి నా ప్రయత్నం నెరవేరింది," అన్నాడు సమరసింహుడు.

రుక్మిణి ఆ క్షణం వరకు ఇలాంటి జవాబు ఆశించలేదు. ఆ కారణంగా ఆమె గుండెల్లో ఈ మాటలు వినగానే రాయి పడినట్టయింది.

"అయితే మీరుకూడా మాకు శత్రువులేనన్నమాట!" నిరాశగా అంది రుక్మిణి.

సమరసింహుడందుకు జవాబుగా మళ్లీ మందహాసం చేశాడు.

"మీరు నన్ను నమ్మినందుకు మీకొక సాయం మాత్రం నేను చేయగలను."

"ఏమిటది ?"

"మిమ్మల్ని స్వేచ్ఛగా వదిలేట్టు చేయగలను. కాని అందుకొక షరతు ఉంది."

"అది కూడా చెప్పండి."

"యమదూత నిజానికి నిర్దోషి—మీ రతనిమీద అనవసరంగా పగ బూనారు. ఇప్పు డతనిని బంధించే ప్రయత్నం మీరు విరమించాలి. అతను నిర్దోషి అని మీరు నిర్ణయించుకున్నట్టుగా ఒక ఉత్తరం కూడా రాసివ్వాలి."

"ప్రాణాలు పోయినా సరే ఆ పని మాత్రం నేను చెయ్యను," రుక్మిణి గర్జించింది.

"చెయ్యకపోతే చాలా దుష్ఫలితాల ననుభవించవలసి వస్తుంది." బెదిరించాడు సమరసింహుడు.

"భర్తపోయిం తర్వాత జీవచ్ఛవంలా బ్రతకడం పగతీర్చు కోడానికే. ఆ ప్రయత్నం విరమిస్తే చావడమే మంచిది."
రుక్మిణి దృఢనిశ్చయంతో అంది.

ఆమె నిర్ణయం మార్చడాని కెలా ప్రయత్నించాలా అని కాసేపాలోచించాడు సమరసింహుడు. కాని ఎలాంటి ఉపాయమూ తట్టలేదతనికి.

"అయితే యమదూతను తీసుకువచ్చి మిమ్మల్ని అతని కప్పగిస్తాను. ఆ తర్వాత అతని ఇష్టం. ఏం చేసుకున్నా సరే."
అంటూ సమరసింహుడు గుహాలోంచి బయటికి నడిచాడు.

కాసేపటి కతను ఒంటరిగా తిరిగి రావడం అందరూ చూశాడు. యమదూత ఇంకా రాలేదేమో అనుకున్నాడు మంత్రి. అయితే అతని తీవ్రమైన చూపుల్ని చూసి ఏదో విశేష సంఘటన జరిగి ఉంటుందనుకున్నాడు.

అతని ఆ చూపుల్ని చూసిన రుక్మిణి, ఆమె సహాయకురాలు కూడా తమకిక చావు తప్పదని నిర్ణయించుకున్నారు.

గుహాలో ప్రవేశించిన సమరసింహుడు మంత్రి సాధువంక కోపంగా చూస్తూ గర్జించాడు.

"అమాయకులైన ఈ ఇద్దరినీ ఇక్కడికెందుకు తీసుకు వచ్చావ్ ?"

ఈ ప్రశ్న విన్న మంత్రి గాభరాపడ్డాడు. అతను

అతనిలోని ఈ మార్పు రుక్మిణికికూడా ఆశ్చర్యం కలిగించినా అదికూడా నటనేమో అనుకుంది. ఈ పరిస్థితుల్లో ఎవరిని నమ్మడానికీ అవకాశంలేకుండా ఉంది.

"యమదూతకు వీళ్లనప్పగించడంకోసం తీసుకు వచ్చావు కదూ! నిన్ననుసరించిన నా అనుచరుడొకడందించిన వార్త ప్రకారం నేనిక్కడికి వచ్చాను," అన్నాడు సమరసింహుడు మంత్రితో బిగ్గరగా.

"ఇప్పుడేగా మీరిక్కడినించి వెళ్ళింది," అన్నాడు మంత్రి కొంచెం బెదురుతూ.

"నేనా?" ఆశ్చర్యంగా అరిచాడు సమరసింహుడు.

"ఔను. మీరే నా దగ్గరికి వచ్చి ఎక్కడికో వెళ్తున్నట్టు, వీళ్లను తీసుకువెళ్ళి యమదూత కప్పగించవలసిందిగాను చెప్పారు. నేనలాగే చేశాను," అన్నాడు మంత్రి.

"అబద్ధం. నువ్వు దుర్మార్గుడివన్న విషయం నాకు తెలుసు. నీ మాటలేవీ నమ్మడానికి వీలులేదు," మళ్ళీ గర్జించాడు సమరసింహుడు.

ఈ సంభాషణను ఆశ్చర్యంగా వింటున్న వనితలిద్దరూ మౌనం వహించారు.

"నేనబద్ధం చెప్పడంలేదు. నిజమే చెబుతున్నాను. కావాలంటే వీళ్ల నడగండి. ఇంతకు క్రితమే మీరు వచ్చి......"

"ఆగు," అని అరిచాడు సమరసింహుడు.

మంత్రి మధ్యలోనే ఆగిపోయాడు. సమరసింహుడు రుక్మిణివంక ప్రశ్నార్థకంగా చూశాడు. రుక్మిణి మాట్లాడ

లేదు. ఆమె మానాన్ని బట్టి ఏదో జరిగి ఉంటుందను కున్నాడు సమరసింహుడు. ఎవరైనా తనలా వేషంవేసుకు వచ్చి వీళ్ళను మోసగించి ఉండవచ్చు.

"ఇందులో నీ పన్నాగమేదీ లేదంటావ్ !" సమరసిం హుడు మళ్లీ మంత్రి నడిగాడు.

"నేనేమీ ఎరగను," మంత్రి క్లుప్తంగా సమాధాన మిచ్చాడు.

అందరికీ ఈ సంఘటన ఆశ్చర్యాన్ని కలిగిస్తూనే ఉంది. సమరసింహుడు తన వేషంలో వచ్చిందెవరై ఉంటారా అని ఆలోచించాడు. ఈ రెండవ వ్యక్తిని నమ్మాలా లేదా అని రుక్మిణి, ఆమె సహాయకురాలు ఆలోచనలో పడ్డారు. యమదూతను తీసురావడానికి వెళ్ళిన సమరసింహుడే మయ్యాడా అని మంత్రి యోచించసాగాడు.

క్షణకాలంలో ఎవ్వరూ ఊహించని సంఘటన జరిగింది. ఏదో పొగ గుప్పున లేచి క్షణసేపట్లో గుహనంతటినీ ఆవరిం చింది. ఆ పొగలో ఊపిరాడక ఉక్కిరి బిక్కిరై అక్క డున్న నలుగురూ వెంటనే స్పృహకోల్పోయారు.

కొద్ది క్షణాల్లో యమదూత గుహలో ప్రవేశించాడు. స్పృహతప్పి పడిపోయిఉన్న నలుగురు వ్యక్తుల్నీ చూసి ఆనందంగా తనలో తానే ఒకసారి నవ్వుకున్నాడు. మంత్రి సాధు దగ్గరికి వెళ్లి అతని ముక్కు కేదో వాసన చూపించాడు.

సాధు క్షణంలో తెప్పరిల్లాడు. కళ్లు తెరచి చూసేసరికి ఎదురుగా యమదూత కనిపించడంతో అతని ఆనందానికి

మేరలేకపోయింది. అతనితోపాటు స్పృహలోకొచ్చి ఉన్న సమరసింహుడినీ, రుక్మిణి వగైరాలను చూస్తే అతనికి మరింత ఆనందం కలిగింది.

"ఏం జరిగింది?" అతను యమదూత వంక చూస్తూ ప్రశ్నించాడు.

"ఏం జరిగిందో కనిపిస్తూనే ఉందిగా!" నవ్వుతూ సమాధాన మిచ్చాడు యమదూత.

"భికారి మీ దగ్గరికి వచ్చాడా?" మంత్రి మళ్లీ అడిగాడు.

రాలేదే!" ఆశ్చర్యంగా అన్నాడు యమదూత.

"అతను మీ కోసం మీ గుహకు వెళ్ళాడు."

"నేను గుహనించి ఇక్కడికి రాలేదు. సమరసింహుడిని అనుసరిస్తూ వచ్చాను."

"అసలు జరిగిందేమిటో వివరంగా చెప్పాలి," మంత్రి కుతూహలంకొద్దీ అడిగాడు.

"మనిద్దరం మాట్లాడుకున్న తర్వాత నేను గుహవైపు బయలుదేరాను. కాని దారిలో ఒకచోట సమరసింహుడు అకస్మాత్తుగా కనిపించడంతో అక్కడ ఆగిపోయాను. అతనక్కడేం చేస్తున్నాడో చూడాలనుకున్నాను. కాసేపటిలో ఒక భటుడు వచ్చి అతనితో ఏవో విషయాలు రహస్యంగా మాట్లాడాడు. ఆ తర్వాత సమరసింహుడిక్కడికి బయలుదేరి వచ్చాడు. నేనూ అతనికి కనిపించకుండా అనుసరించాను. ఇక్కడికి వచ్చింతర్వాత నేను గుహ బయట నిలబడి మీ సంభాషణలను విన్నాను. చివరికి నా దగ్గర

ఉన్న మత్తు మందు నుపయోగించాను," యమదూత జరిగిందంతా చెప్పాడు.

మంత్రి యమదూత తనకు సకాలంలో చేసిన సాయానికి ధన్యవాదా లర్పించాడు.

"నేను, బికారి రుక్మిణిని, ఆమె సహాయకురాలిని ఇక్కడికి తీసుకువచ్చాం. మీ కోసం ముందు అతనోసారి గుహకు వెళ్ళాడు కాని మీ రింకా రాలేదని తిరిగి వచ్చాడు. తర్వాత మీరు నిర్దోషి అని నిర్ణయించుకున్నట్టు రుక్మిణి దగ్గరనించి ఒక ఉత్తరం రాయించి తీసుకోడానికి మేం ప్రయత్నించాం. బికారి సమరసింహుడి వేషంలోనే వాళ్లను బెదిరించాడు. కాని లాభంలేకపోయింది. అతను మళ్ళీ మీ దగ్గరికి బయలుదేరాడు. ఇంతలో అసలు సమరసింహుడే ఇక్కడ ప్రత్యక్షమయ్యాడు," అన్నాడు మళ్ళీ జరిగిన విషయాలను తెలియచేస్తూ మంత్రి.

ఇంతలో సమరసింహుడి వేషంలో ఉన్న బికారి అక్కడికి వచ్చాడు. స్పృహతోల్పోయి ఉన్న వారిలో సమరసింహుడిని కూడా చూడగానే అతనికి అంతులేని ఆశ్చర్యం కలిగింది.

మంత్రి జరిగిందంతా అతనికి వివరించి చెప్పాడు.

"అయితే ఇక నేను మారువేషం తీసేయవచ్చు," అన్నాడు నవ్వుతూ బికారి.

యమదూత సాధు వంక చూశాడు.

"మనిద్దరి ప్రయత్నాలూ నెరవేరినాయనే చెప్పవచ్చు. ఇక ఇక్కడ ఎక్కువగా జాగుచెయ్యడం అనవసరం. నేను

రుక్మిణిని, ఆమె చెలికత్తెను నా గుహాలోకి తీసుకువెళ్తాను. మీరు సమరసింహుడిని తీసుకు వెళ్లండి," అన్నాడు.

"అలాగే," అన్నాడు మంత్రి ఆనందంగా.

"ఈ ఇద్దరినీ మీ గుహలోకి చేర్చడానికి నా సహాయం కూడా అవసరమనుకుంటాను," బికారి యమదూతతో అన్నాడు.

"అక్కరలేదు. ఆ ఇద్దరినీ చెరొక భుజంమీద వేసుకుని నేను సునాయాసంగా వీళ్లను నా గుహలోకి తీసుకు వెళ్ళగలను," అన్నాడు యమదూత.

మంత్రి, బికారి సమరసింహుడిని బంధించి బయటికి తీసుకువెళ్ళి అక్కడ వేచిఉన్న గుర్రాలలో ఒకదానిమీద ఉంచారు. తర్వాత యమదూత దగ్గర సెలవు తీసుకుని గుర్రాలనెక్కి ఇద్దరూ భూగృహం వైపు సాగిపోయారు.

యమదూత రుక్మిణిని, ఆమె సహాయకురాలిని తన గుహలోకి తీసుకువెళ్ళే ప్రయత్నంలో మునిగిపోయాడు.

## 6

భూగృహంలో ప్రవేశించిన మంత్రి సాధు బికారి సాయంతో సమరసింహుడి నొక రహస్య స్థలంలో దాచాడు. ఆనాడంతా అతని నక్కడే ఉంచి రాత్రి అతని నేంచెయ్యాడమో ఆలోచిద్దామనుకున్నాడు.

కాని ఈ ఆలోచన సరైనదిగా కనిపించలేదనికి తర్వాత. రాత్రిలోగా అతనికి స్పృహరావచ్చు లేదా ఈ లోపల

అతని విషయం తెలుసుకున్న వాళ్లెవరైనా అతనిని విడిపించడానికి ప్రయత్నించవచ్చు.

అందుచేత కాసేపటిలో సమరసింహుడి సంగతి తేల్చుకోవాలనుకున్నాడు చివరికి మంత్రి. అతని నా రహస్య స్థలంలో వదలి తన గదిలోకి వచ్చి సమరసింహుడికేం చెయ్యడమా అని ఆలోచించసాగాడు. బికారి మంత్రి దగ్గర సెలవు పుచ్చుకుని తన స్థావరానికి వెళ్ళిపోయాడు.

సమరసింహుడు బ్రతికి ఉన్నంతకాలం తాను తన ప్రయత్నాలను కొనసాగించడం దుర్లభం. అతను ప్రతి చిన్న విషయంలోను తన కడ్డు వస్తున్నాడు. అతనుకూడా తనలాగే మహారాజుకు ఆప్తుడు. అందుచేత అతని మూలంగా తాను మహారాజు వివాహ ప్రయత్నాలను నిర్భయంగా కొనసాగించలేక పోతున్నాడు.

వెంటనే సమరసింహుడిని ఈ లోకంనుండి సాగనంపడమే మంచిది. అందుకిది తగిన సమయంకూడా. అతను ఒంటరిగా తన చేత్కు చిక్కి ఉన్నాడు. ఈ విషయం బికారికి, యమదూతకు తప్ప మరెవరికీ తెలియదు. వాళ్ళిద్దరూ తనకు ఆప్తులే. అందుచేత తాను సమరసింహుడిని చంపినా ఈ విషయం పైకి పొక్కదు.

ఒక నిశ్చయానికి రాగానే మంత్రిసాధు చిన్న కత్తిని చేతబట్టుకుని సమరసింహుడిని బంధించిన గదివైపు నడిచాడు.

మంత్రి సాధు సమరసింహుడున్న గదిలో ప్రవేశించేసరికి బాగా చీకటి పడింది. ఆ చీకటిలో భూగృహంలోని ఆ గది మరింత అంధకార బంధురంగా కనిపిస్తోంది.

తన దగ్గర ఉన్న ఒక కొవ్వొత్తిని వెలిగించి నేలమీద పడుకోబెట్టబడి ఉన్న సమరసింహుడి మీదకి తన చూపులు పోనిచ్చాడు మంత్రి. అంతులేని ఆశ్చర్యంతో నోరు తెరచి వెనక్కి ఒక్కడుగు వేశాడు.

సమరసింహుడు రక్తపుమడుగులో పడి ఉన్నాడు. కుడి ప్రక్క ఉన్న పెద్ద గాయంనించి రక్తం కారడం అప్పుడే ఆగిపోయి ఉండాలి.

సమరసింహుడిని చంపిందెవరో ఎంత ఆలోచించినా మంత్రికి తెలియలేదు. తనకు, బికారికి తప్ప ఎవరికీ అతనీ గదిలో బంధింపబడి ఉన్నట్టు తెలియదు. పైగా ఈ గదులలో ప్రవేశించడం సామాన్యులకి సాధ్యమయ్యే పనికాదు.

ఆ గది తలుపులు యథాప్రకారం మూసివేసి సాధు గబగబా బికారికోసం బయలుదేరాడు. అతని స్థావరానికి వెళ్ళేసరికి బికారి అక్కడ లేడని తెలిసింది. ఎక్కడికి వెళ్ళాడా అని ఆలోచిస్తూ వెనక్కి తిరిగే లోపల ఒక భటుడక్కడికి పరుగెత్తుకు వచ్చాడు.

"బికారిగారు మీ గదిలోనే ఉన్నారండి. మీ కోసం ఎదురు చూస్తున్నారు." అన్నాడతను.

సాధు తన గదివైపు పరుగుతీశాడు. సమరసింహుడి విషయం అతని మనస్సు కాందోళన కలిగిస్తోంది. బికారిని కలుసుకోగానే జరిగిన సంగతంతా అతనికి తెలియచేశాడు ఇద్దరూ కలిసి మళ్ళీ సమరసింహుడి శవం ఉన్న గదిలోకి వెళ్ళారు.

"ఇంత దారుణమైన పని ఎలా జరిగిందో హా కర్థం కాకుండా ఉంది. అసలిక్కడికి రాగల శక్తి సామర్థ్యాలు ఎవరికున్నాయి?" అన్నాడు బికారి.

"అదే నేనూ ఆలోచిస్తున్నాను. కాని ఏమీ తోచడం లేదు," అన్నాడు మంత్రి సాధు.

"ఈ శవాన్ని ఇక్కడినించి తీసుకువెళ్ళి రహస్యంగా దహనం చేయించాలి," అన్నాడు బికారి సమరసింహుడి శవం వంక చూస్తూ.

"ఆ పనికోసమే నేను నీ దగ్గరికి పరుగెత్తుకు వచ్చాను." అన్నాడు సాధు.

ఇద్దరూ శవాన్ని ఎక్కడ పూడ్చి పెట్టాలో ఆలోచించారు. కాసేపటికి రెండో కంటి వాడికి తెలియకుండా గుడ్డకప్పిన శవాన్ని ఇద్దరూ మోసుకుని భూగృహంలోంచి బయటపడ్డారు. అడవిలో కొంతదూరాన ఒక గొయ్యి త్రవ్వి దానిలో శవాన్ని పూడ్చి పెట్టారు.

సాధు ఆజ్ఞ ప్రకారం బికారి సమరసింహుడు చంపబడిన గదిలోని రక్తపు మడుగును కడిగివేశాడు.

ఎవరికీ తెలియకుండా సమరసింహుడు తమకిక అడ్డు రాకుండా చేసుకోగలిగినందుకు ఆనందిస్తూ మంత్రి సాధు తన గదిలోకి వెళ్ళిపోయాడు.

యమదూత తన గుహలో ప్రవేశించేసరికి అక్కడెవరూ లేరు. అనుచరులందరూ ఏవో పనులమీద వెళ్లిపోయారు. సమరసింహుడిని వెదకడంకోసం వెళ్ళి ఉండవచ్చు. లేక తనను వెదకుతూ బయలుదేరి ఉండవచ్చు.

రుక్మిణిని, ఆమె సహాయకురాలిని భుజంమీదనించి దించి పడుకోబెట్టాడు యమదూత. ఇద్దరికీ స్పృహ తెప్పించి వాళ్ల ఎదుట తన నిర్దోషిత్వాన్ని ఋజువు చేసుకోవాలని అతను తాపత్రయపడ్డాడు.

గుహ తలుపు లోపలినించి మూసి ఒక మూలగా ఉన్న చిన్న నూనె దీపాన్ని వెలిగించి యమదూత రుక్మిణి దగ్గరికి వచ్చాడు. ఓసారి ఆ ఇద్దరి వంకా పరిశీలనగా చూసి వాళ్లకు స్పృహ తెప్పించాడు.

ఎదురుగా యమదూతను చూడగానే రుక్మిణి భయపడుతూ కళ్ళు మూసుకుంది. ఆమె సహాయకురాలి సంగతి ఇక చెప్పనక్కరలేదు. యమదూత చేతిలో చిక్కిన తర్వాత ఇక తమకు విముక్తి అంటూ లభించడం కష్టం. పైగా బాబాజీకిగాని రుద్రదేవుడికిగాని తామిక్కడ బంధించబడిన విషయం తెలియదు.

సమరసింహుడికి సంబంధించిన సమస్య ఒకటి వాళ్ళ మనస్సుల్ని పీడిస్తోంది. ఒకే వ్యక్తి తమ ముందు రెండు విధాలుగా మాట్లాడాడు. అతను నిజంగా తమకు సహాయపడుతున్నాడా లేక తమను శత్రువుచేతి కప్పగిస్తున్నాడా?

ఈ విషయాలన్నీ ఆలోచిస్తూ ఆ ఇద్దరూ మౌనంగా ఉన్న సమయంలో యమదూత మందహాసం చేస్తూ అన్నాడు.

"మీరు నన్ను చూసి అంతగా భయపడాల్సిన అవసరం లేదు. మొదటినించి నేను చెబుతూనే ఉన్నాను. ఎవరో నామీద లేనిపోని అపవాదులు వేసి మిమ్మల్ని ఆ విషయంలో నమ్మించారు. నిజానికి నేను మీకు అపకారం చేసే వ్యక్తిని కాను."

రుక్మిణి యమదూతవంక కొంచెం కోపంగా చూసింది.

"నువ్వు రణధీర్ గారిని చంపినమాట నిజం కాదంటావా?"

"కాదు."

"కాదని చెప్పినందువల్ల ప్రయోజనంలేదు."

"అంతకంటే ఏంచెయ్యాలో నాబితే చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాను."

"రణధీర్ గారిని నువ్వు చంపలేదని మాకు నమ్మకం కలిగేట్టు ఋజువు చూపాలి."

యమదూత ఒక్క క్షణం ఆలోచించి అన్నాడు.

"అదెలా సాధ్యమౌతుంది!"

"లేనప్పుడు నిన్ను దోషిగా నిర్ణయించక తప్పదు. ఏవో సాకులు చెప్పి మమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నించినందు వల్ల ప్రయోజనంలేదు."

యమదూత కేమనడానికీ తోచలేదు. తాను రణధీర్‌ను చంపిన మాట నిజమే. అలాంటప్పుడు చంపలేదని తానెలా ఋజువు చూపగలడు!

అకస్మాత్తుగా గుహ తలుపు నెవరో నెట్టిన చప్పుడు వినిపించింది. ఎవరై ఉంటారా అనుకుంటూ యమదూత వెళ్ళి తలుపు తెరిచాడు. బికారిని చూడగానే అతనికి కొంత ఆశ్చర్యం కలిగినా అతనిని లోపలి కాహ్వానించాడు.

ఒక రహస్య విషయం మాట్లాడాలి. బయటికి రమ్మన్నట్టు సంజ్ఞ చేశాడు బికారి. యమదూత బయటికి వచ్చి బయటి నించి తలుపు మూసి నిలబడ్డాడు. బికారి అతని వంక చూసి నెమ్మదిగా అన్నాడు.

"సాధుగారి దగ్గరినించి వస్తున్నాను. ఆయన మీకో విషయం చెప్పమని అత్యవసరంగా పంపారు."

"ఏమిటది?"

"రుక్మిణి వగైరాలను తొందరపడి సంహరించవద్దని ఆయన మీతో చెప్పమన్నారు."

"ఎందుచేత?"

"మీరు నిర్దోషులని వాళ్లను నమ్మించడానికి ఆయన ప్రయత్నం చేస్తారట."

"అదెలా సాధ్యమౌతుంది? నే నెంత చెప్పినా వాళ్ళు నా మాట వి నేట్టు కనిపించడంలేదు."

"మీరు నిర్దోషులని వాళ్ళను నమ్మించడానికి తగిన వస్తు వేదో ఆయనకు లభించింది."

"ఏమిటా వస్తువు?"

"అదేమిటో నాకు తెలియదు. కాని ఆయన ఆ వస్తువును నా కిచ్చి మీ కిమ్మని చెప్పారు. దానిని చూపించి మీరు

కూడా రుక్మిణి వగైరాలవద్ద మీ నిర్దోషిత్వాన్ని ఋజువు పరచుకోడానికి ప్రయత్నించవచ్చుననికూడా అన్నారు."

అంటూ బికారి తన ఉడుపులలోంచి ఒక చిన్న డబ్బాను పైకి లాగాడు. దానికి మూత ఉంది. ఆ డబ్బాను యమ దూత కందించాడు బికారి.

"ఇదేనా ఆ వస్తువు?" యమదూత కొంచెం పరిహాసంగా అన్నాడు.

"ఆ వస్తువు ఇదే కావచ్చు. లేక ఇందులో ఉండ వచ్చు," అన్నాడు మరింత పరిహాసంగా బికారి.

యమదూత ఆ డబ్బామూత తెరవడానికి ప్రయత్నించాడు కాని అది అంత సులభంగా వచ్చేట్టు కనిపించలేదు. దానిని తెరవడానికి గట్టిగా ప్రయత్నించ నారంభించాడతను.

అకస్మాత్తుగా డబ్బామూత ఊడిరావడంతో దానిలో ఉన్న పదార్థమేదో గుప్పున పైకి వచ్చి అతని మొఖాన చిమ్ముకుంది. దానితోపాటు వచ్చిన సువాసనను యమదూత గట్టిగా పీల్చ నారంభించాడు.

ఒకే ఒక్క క్షణం. యమదూత నేలమీద విరుచుకు పడిపోయాడు. అతని చేతిలోని డబ్బాకూడా నేలమీదకు జారి దొర్లిపోయింది. ప్రక్కనే నిలబడి ఉన్న బికారి యమ దూత వంక ఓసారి గంభీరంగా చూసి డబ్బా చేతిలోకి తీసుకుని తిరిగి దానికి మూత పెట్టాడు.

గుహ తలుపు తెరచుకుని బికారి లోపలికి ప్రవేశించాడు. లోపల బంధింపబడిఉన్న రుక్మిణి, ఆమె సహాయకురాలివైపు

అతని చూపులు తిరిగాయి. వెంటనే కట్లు విప్పి వాళ్ళను తనతో రమ్మని సంజ్ఞ చేశాడు.

రుక్మిణి బికారిని అంతకుముందు చూడలేదు. అందుచేత అతనెవరో ఆమెకు తెలియదుకూడా.

"యమదూత ఏమయ్యాడు ?" రుక్మిణి అడిగింది.

"అతను బయట స్పృహ కోల్పోయి పడి ఉన్నాడు."

"ఇంతకూ మీరెవరో మాకు తెలియదు," రుక్మిణి సందేహంగా అంది.

"మిమ్మల్ని విడిపించుకు రావలసిందిగా నన్ను బాబాజీ పంపారు."

రుక్మిణి కాసేపాలోచించింది. తమను విడిపించుకు వెళ్ళేది ఎవరైనప్పటికీ తాము యమదూత గుహలోనించి బయటపడడం అత్యవసరం. అందుచేత ఆ అపరిచితుడైన వ్యక్తితో బయలుదేరడానికి ఆమె సిద్ధపడింది.

రుక్మిణిని ఆమె సహాయకురాలిని వెంట పెట్టుకుని బికారి యమదూత గుహలోంచి బయటపడ్డాడు. కాసేపట్లో వాళ్లు దట్టంగా పెరిగిన అడవి చెట్లలో లీనమైపోయారు.

అలా పది నిమిషాలు గడిచింది. ఇంకా యమదూతకు స్పృహ రాలేదు. బికారిని, రుక్మిణిని, ఆమె సహాయకురాలిని బంధించి మళ్ళీ వాళ్లను కొందరు వ్యక్తు లక్కడికి తీసుకువచ్చారు.

బికారిని యమదూత ప్రక్కనే వదలి రుక్మిణిని, ఆమె సహాయకురాలిని గుహలోపల బంధించారు. బయటికివచ్చి

గుహ తలుపుమూసి ఎవరితోనూ ఏమీ మాట్లాడకుండా అడవిలోకి వెళ్ళిపోయారు.

బికారి తన ప్రక్కన స్పృహ కోల్పోయి పడి ఉన్న యమదూత వంక చూశాడు. అతనికిప్పుడప్పుడే స్పృహ వచ్చే లక్షణాలేమీ కనిపించడంలేదు. ఒక్క క్షణం ఆలోచించి బికారి గట్టిగా ఓసారి గాలిపీల్చి తన చేతి కట్లను త్రెంచడానికి ప్రయత్నించాడు.

కట్లు తెగిపోలేదుకాని అవి సడలి చేతులు అవసరం ప్రకారం త్రిప్పుకోడానికి వీలు కలిగింది. తన దగ్గరనించి ఏదో వస్తువును చేతిలోకి తీసుకుని యమదూతకు స్పృహ తెప్పించడానికి ప్రయత్నించాడతను.

స్పృహ రాగానే యమదూత తన ప్రక్కన బంధించబడి ఉన్న బికారిని చూశాడు. అసలేం జరిగిందో అతని కవగాహన కాలేదు. వెంటనే బికారిని బంధ విముక్తుణ్ణిచేసి ఏమిటి సంగతని ప్రశ్నించాడు.

బికారి నెమ్మదిగా సమాధాన మిచ్చాడు.

"మనిద్దరం మాట్లాడుకుంటుండగా అకస్మాత్తుగా వెనకనించి ఎవరో వచ్చారు. అతను రాగానే మీరు స్పృహ కోల్పోయేట్టు చేశాడు. నేనతని నెదిరించడానికి ప్రయత్నించాను కాని లాభంలేక పోయింది. అంతటి బలవంతుడిని నేనింతకు ముందెప్పుడూ ఎదుర్కోలేదు. అతని చేతిలో నేను పరాజయం పొందాను. చివరి కతను నన్ను బంధించి ఇక్కడ పడవేశాడు. గుహలోకి వెళ్ళి తిరిగి వచ్చాడు. తర్వాత అతనెక్కడికి వెళ్ళిందీ నాకు తెలియదు.

యమదూత కంగారుగా గుహలో ప్రవేశించాడు. రుక్మిణి, ఆమె సహాయకురాళ్లు అక్కడ యథాప్రకారం బంధింపబడి ఉండడం చూడగానే అతని మనస్సు కుదుటబడినట్టయింది.

అతను వెంటనే బయటికి వచ్చాడు.

"రుక్మిణి వగైరా లిక్కడే ఉన్నారు. మరి ఆ వచ్చిన వ్యక్తి దేనికోసం ఇంతపని చేసినట్టు!" ఆశ్చర్యంగా బికారితో అన్నాడు.

"అదే నాకు తెలియకుండా ఉంది," అన్నాడు బికారి ఆలోచిస్తూ.

యమదూతకు అకస్మాత్తుగా ఏదో గుర్తు వచ్చింది.

"మంత్రిగారు పంపించిన ఆ డబ్బా ఏమైనట్టు ?" అతను ఆశ్చర్యంగా అడిగాడు.

బికారి తన చూపులు నాలుగు వైపులకీ పోనిచ్చాడు.

"ఎక్కడా అది కనిపించడంలేదు. దాని నతను తీసుకు పోయి ఉండవచ్చు," అన్నాడు చివరికి.

యమదూత కాసేపు మౌనంగా ఆలోచించాడు.

"ఆ డబ్బాను అతను తీసుకు వెళ్ళడానికే వచ్చి ఉంటాడు. రుక్మిణి నన్ను నిరపరాధిగా భావించకుండా చెయ్యడానికే ఈ పని జరిగింది. ఇలా చేసింది ఎవరో నాకు అవగాహన కావడంలేదు. బహుశా బాబాజీగాని రుద్రదేవుడుగాని అయి ఉండవచ్చు."

'ఆ ఇద్దరూ నే నెరిగిన వాళ్ళేగా. కాని వాళ్లు కాదు," బికారి అన్నాడు.

"ఒకవేళ వేషం మార్చుకుని వచ్చి ఉండవచ్చు"

బికారి కాసేపు మాట్లాడలేదు. తర్వాత హీనస్వరంలో అన్నాడు. "సరే, ఇక నేను వెళ్తాను."

యమదూత మౌనాన్ని అంగీకారంగా భావించి బికారి అక్కడినించి తరలిపోయాడు. అతను వెళ్ళిపోతున్నాడన్న ధ్యాసకూడా లేకుండా యమదూత ఏవో ఆలోచనల్లో పూర్తిగా మునిగిపోయాడు. ముఖ్యంగా సాధు పంపిన డబ్బాలోని వస్తువేమిటో తెలుసుకోవాలన్న కుతూహలం అతన్ని బాధించ సాగింది.

# 8

సమరసింహుడు కొద్ది రోజులుగా కనిపించకపోవడంతో భూగృహంలో అలజడి రేగింది. అతనేమైందీ ఎవరికీ తెలియదు. రోజూ మహారాజుగారి దర్శనం చేసుకునే అతను కొన్ని రోజులుగా కనిపించకపోవడంతో మహారాజుకుకూడా అనుమానం కలిగింది.

సమరసింహుడు మహారాజుకు కుడిభుజంలాంటి వ్యక్తి. అతనికి తెలిసినంతగా భూగృహపు రహస్యాలు మరెవరికీ తెలియవు. శత్రువుల్ని రహస్య స్థలాలలో బంధించడంలాంటి ముఖ్యమైన పనులు అతనే చూస్తూండేవాడు.

సమరసింహుడు ఎక్కడ కనిపించినా సరే వెంటనే తీసుకు రమ్మని మహారాజు చాలమంది భటుల్ని పంపాడు. మంత్రి సాధు కోసం కబురు పంపాడు. కబురందిందే తడవుగా అతను పరుగెత్తుకుంటూ వచ్చాడు.

"ఎందుకో పిలిపించారు ?" సవినయంగా ప్రశ్నించాడు మంత్రి సాధు.

"నిత్యం కనిపిస్తూ ఉండే సమరసింహు డేమయ్యాడో తెలియడంలేదు. మీా కేమైనా తెలుసునేమోనని!" అన్నాడు మహారాజు.

మహారాజు సమరసింహుడి పేరెత్తగానే మంత్రి సాధు ముందు కొంత కంగారుపడ్డాడు. అయినా ఆ కంగారును వెంటనే అణచుకుని హీనస్వరంలో సమాధాన మిచ్చాడు.

"ఈ మధ్య నాకూ ఎక్కడా సమరసింహుడు కనిపించ లేదు. ఒంట్లో అంతగా బాగుండకపోవడంవల్ల నేనూ గది విడచి బయటికి పోవడంలేదు. అతను ఏ పనిమీాద ఎక్కడికి వెళ్ళాడో ఏమో !"

"ఎక్కడికైనా వెళ్తే నాతో చెప్పేవాడుగా. ఇంతకు ముందు ఎక్కడికి వెళ్ళినా నాతో చెప్పాడు. చెప్పకుండా ఒక్కడుగు కూడా బయటికి వెయ్యలేదు," మహారాజు అన్నాడు.

సాధు మాట్లాడకుండా కాసేపాలోచిస్తూ నిలబడ్డాడు.

"సరే. నేను స్వయంగా బయలుదేరి అతని జాడ తెలుసుకోడానికి ప్రయత్నిస్తాను," అన్నాడు చివరికి మంత్రి మహారాజుతో.

మహారాజు అంగీకారసూచకంగా తల ఊపాడు. సాధు అక్కడినించి బయలుదేరి తిన్నగా తన గదిలోకి వచ్చి కూర్చున్నాడు. ఇప్పుడేం చెయ్యాలా అనేది అతని ఆలోచన. సమరసింహుడు నిజానికి లోకం లేడు. అలాంటి

ం తాను వెదకడానికి ప్రయత్నించి మాత్రం
నం!

లో బికారివచ్చి మంత్రి కెదురుగా కూర్చున్నాడు.
oగతంతా అతనికి తెలియచేశాడు.

ో రాజుగారికి అతనికోసం వెదకి అతని జాడ
వస్తానని మాట ఇచ్చాను. ఇప్పుడేం చెయ్యాలో
డా ఉంది," అన్నాడు చివరికి.

కూడా ఆలోచనలో మునిగిపోయాడు. ఇప్పుడు
క్క వచ్చింది.

దూత తలుపులు తెరచుకుని అకస్మాత్తుగా గదిలో
డంతో మంత్రి సాధుకి, బికారికి ఆశ్చర్యం
ఒక్కక్షణం దిగ్భ్రాంతిగా అతని వంక చూసి
ం కూర్చోమని సంజ్ఞచేశాడు మంత్రి సాధు. యమ
గ్గరలో ఉన్న ఒక ఆసనంమీద ఆసీనుడయ్యాడు.
ంటిటు దయచేశారీ అసందర్భపువేళ?" అన్నాడు

ని పనిమీద వచ్చాను. బికారి ఎలాగో ఇక్కడే
స కాబట్టి ఆ సంగతి మీకీపాటికి తెలిసే
ది," అన్నాడు యమదూత.

ి ఆశ్చర్యంగా యమదూత వంక చూశాడీమాట

సాధు గారిచ్చారని నువ్వు తీసుకు వచ్చిన డబ్బా విషయం !" అన్నాడు యమదూత.

"నేను పంపించానా ?" మంత్రి సాధు ఇంకా ఆశ్చర్యంగా అడిగాడు.

బికారి నోరు వెళ్ళబెట్టి ఆశ్చర్యంగా యమదూత వంక చూస్తూ ఉండిపోయాడు.

"ఔను. మీరిచ్చారని ఒక డబ్బా బికారి తీసుకు వచ్చాడు. దానిలో నేను నిర్దోషినని రుక్మిణి నమ్మేట్టు చెయ్యడానికి కావలసిన వస్తువేదో ఉందని చెప్పాడు. నేనా డబ్బా మూత తెరిచేసరికే ఎవరో చాటుగా మామీద దాడెత్తి మేం స్పృహ కోల్పోయేట్టు చెయ్యడం జరిగింది. మళ్ళీ స్పృహ వచ్చింతర్వాత చూస్తే ఆ డబ్బాలేదు. అందులో ఏముందో నేను చూడనేలేదు. అందుచేత ఆ వస్తువేమిటో తెలుసుకోవాలన్న కుతూహలం కొద్దీ రుక్మిణికి కాపుగా అప్పుడే వచ్చిన నా అనుచరుల నక్కడ ఉంచి నేనిక్కడికి వచ్చాను," అన్నాడు యమదూత.

"చాలా వింతగా ఉంది. చూస్తే ఇందులో చాలా మోసం ఉన్నట్టు కనిపిస్తోంది. నేను మీకేమీ పంపలేదు. బికారి మా గుహకు రానూలేదు," అన్నాడు సాధు.

"చాలా ఆశ్చర్యంగా ఉంది. అయితే ఈ సంగతేమిటో తేల్చుకోవాల్సిందే. వస్తాను," అంటూ యమదూత గబగబా గదిలోంచి బయటికి నడిచాడు.

అతను వెళ్ళిపోగానే మంత్రి సాధు బికారి వంక చూశాడు.

"మనిషి చాలా అసాధ్యుడేకాని అతనిని బోల్తా కొట్టించడం మాత్రం తేలిక," అన్నాడు బికారి.

"ఆ సంగతలా ఉంచు. ముందు సమరసింహుడి సంగతేం చెయ్యాలి," అన్నాడు సాధు బాధగా.

ఒక్క నిమిషం మౌనంగా ఆలోచించి బికారి అన్నాడు. "నాకో ఉపాయం తడుతోంది."

"ఏమిటది ?" ఆతురతగా అడిగాడు మంత్రి.

"సమరసింహుడి శవాన్ని మనం తీసుకువచ్చి మహారాజుగారికి చూపించవచ్చు. ఎవరు హత్యచేసిందీ తెలియదనీ, వెదకుతుంటే ఒక చోట దొరికిందనీ చెప్పవచ్చు."

మంత్రికూడా కాసేపాలోచించాడు. అతనికి కూడా ఈ పద్ధతి బాగానే ఉన్నట్టనిపించింది. అయితే పాతిపెట్టిన శవాన్ని తిరిగి బయటికి తియ్యాల్సి వస్తుంది.

"ఈ పని చెయ్యవచ్చు. అంతకుమించి వేరే పద్ధతికూడా ఏమీ తోచడంలేదు," అన్నాడు చివరికి.

ఇద్దరూ ఆలోచన కలిగిందే తడవుగా బయలుదేరారు. భూగృహంలోంచి బయటపడి తాము సమరసింహుడి శవాన్ని పాతిపెట్టిన చోటికి చేరుకున్నారు.

బికారి గొయ్యి తవ్వడం ప్రారంభించాడు. మంత్రి సాధు పరీక్షగా అటు చూస్తూ నిలబడ్డాడు. కాసేపటిలో ఇద్దరూ గోతిలోంచి శవాన్ని తీసి బయట ఉంచారు.

శవం వంక చూడగానే మంత్రి కళ్లు పెద్దవైనాయి. బికారి ఆశ్చర్యంగా అటు చూస్తూ ఉండిపోయాడు. ఒక్క

రోజులో శవం పెద్దగా చెడిపోలేదు కాని పోలికలు మాత్రం పూర్తిగా పోయాయి.

సమరసింహుడికి బదులుగా తమ భటుడి శవాన్ని అక్కడ చూడడంతో ఇద్దరికీ పిచ్చెక్కినట్టయింది. సమరసింహుడేమైనట్టు! అతని రూపంలో తమ భటుడా గదిలోకి ఎలా వెళ్ళాడు!

అంతా వింతగా తోచింది వాళ్ళిద్దరికీ. ఒక ప్రక్క యమదూత మోసగించబడ్డాడని తామనుకుంటూంటే మరో ప్రక్క తాము కూడా మోసగింపబడడం జరిగింది.

"అంతా అగమ్యగోచరంగా ఉంది," అన్నాడు బికారి దీనంగా.

మంత్రి సాధు ఏమీ తోచక అలాగే శిలాప్రతిమలా నిలబడిపోయాడక్కడ.

గోతిలో పూడ్చిన సందర్భంలోను, అక్కడినించి బయటికి తీస్తున్నప్పుడు సమరసింహుడి వేషంలో ఉన్న భటుడి మొఖం మీది రంగు తొలగిపోయి ఉంటుంది. అందుకే బయటపడిన శవం అసలు రూపు రేఖలు తెలిశాయి.

"ఈ సందర్భంలో ఓసారి యమదూతను చూడడం మంచిదనుకుంటాను," అన్నాడు చివరికి మంత్రి సాధు.

బికారి మౌనం వహించాడు. కాసేపటికిద్దరూ కూడబలుక్కొని ఆ శవాన్ని అక్కడే వదలి యమదూత గుహవైపు బయలుదేరారు. రకరకాల సందేహాలా సమయంలో వాళ్ళ మనస్సుల నావరించి ఉన్నాయి.

మంత్రి, బికారి యమదూత గుహ దగ్గరికి చేరుకునేసరికి అతను మరింత విషమ పరిస్థితిలో ఉన్నాడు. అతని భయంకర విగ్రహాన్ని ఆ సమయంలో చూడడం చాలా కష్టం. రుక్మిణి, ఆమె సహాయకురాలు అతని కెదురుగా నిలబడి ఉన్నారు. అతని కళ్లలోంచి నిప్పులు రాల్తున్నాయి. అతని అనుచరులలో కొందరు అతని ప్రక్కనే నిలబడిఉన్నారు.

అకస్మాత్తుగా మంత్రిని, బికారిని చూడగానే యమదూతకు వాళ్ళమీద కోపం వచ్చింది. ఎంత కాదంటున్నా అంతకు క్రితం తన దగ్గరకు వచ్చి వెళ్ళింది బికారి అని గట్టి నమ్మకం. తనకు మంచితనం చూపుతూ మోసగించడానికి ప్రయత్నిస్తున్నారేమోనని అతనికి అనుమానం కలిగింది.

"ఏమిటి సంగతులు?" అతను తన అనుమానాలన్నిటిని అణచుకుని కోపాన్ని ఒక ప్రక్కకు నెట్టి అడిగాడు.

సమరసింహుడికి సంబంధించిన సర్వ వృత్తాంతాన్ని బికారి యమదూతకు చెప్పి వినిపించాడు. ఆశ్చర్యమైన ఆ సంఘటనను విన్న యమదూత ఒక్క నిమిషం వరకు ఏమీ మాట్లాడలేదు.

ఆ ఆశ్చర్యంలోంచి తేరుకోగానే అతను ప్రశ్నించాడు.

"సమరసింహుడు ఎలా తప్పించుకుపోయినట్టు?"

"ఆ సంగతి తెలిస్తే ఆశ్చర్యమేలేదుగా. అతనెలా తప్పించుకుపోయాడో, అతని రూపంలో భటుడతని స్థానాన్నెలా ఆక్రమించాడో అన్నదే వింత సమస్య," అన్నాడు మంత్రి.

ి మరొక వింత విషయం మీరు వినాల్సి ఉంది. ఎంత బెదిరించినా తాము రుక్మిణిగాని, ఆమె గాలుగాని కాదంటున్నారు," అన్నాడు

శ నిజంగా కాదేమో. వీళ్లకు వాళ్ళ వేషాలు మేమో!" అన్నాడు సందేహంగా బికారి.

ట యమదూతకు మరింత కోపాన్ని కలిగించింది. రినీ మీరు నాకప్పగించారు. నేను తీసుకువచ్చి ంధించాను. అప్పటినించి నేనుగాని, నా అను వీళ్ళకు కాపుంటూనే ఉన్నాం. అలాంటప్పుడు గా రుక్మిణి, ఆమె సహాయకురాలు కాదంటే మోసగించారనే అర్థం," బిగ్గరగా అన్నాడు.

ు న్నేమాత్రం మోసగించలేదు. అసలు వ్యక్తుల్నే ాం," మంత్రికూడా చిరుకోపాన్ని అణచు న్నాడు.

కి వీళ్ళు అబద్ధమాడుతున్నారన్నమాట."

ుఖాలు నీటితో కడిగి చూస్తే తెలుస్తుందిగా; స్తులెందీ, కానిదీ!" అన్నాడు మంత్రి సమస్యకు మార్గం చెబుతూ.

యమదూత తన అనుచరులకలా చెయ్యమని ు. అనుచరులు అతని ఆజ్ఞాపాలన కుపక్ర కాసేపటిలో చేస్తున్న పని ముగిసింది. ఇంత ు రుక్మిణిగాని, రెండవ ఆమెగాని ఏమీ ం.

నీటితో ముఖాలు కడిగివేయగానే యమదూత, మంత్రి, బికారి ఆ స్త్రీ లిద్దరి వంకా ఆతురతగా చూశారు. వెంటనే ఆశ్చర్యంగా ఒక్కడుగు వెనక్కి వేశారు.

ఆస్త్రీలు రుక్మిణిగాని, ఆమె సహాయకురాలు గాని కానే కారు. ఆ వేషాలలో అక్కడ ఉన్న ఆ స్త్రీలెవరో ఎవరికీ తెలియదు.

"అంతా మోసం!" అని కోపంగా బిగ్గరగా అరుస్తూ యమదూత నేలమీద కూలబడి పోయాడు.

## 9

వెనుక చెప్పిన సంఘటనలు జరిగి, చాలా రోజులు గడచాయి. రుక్మిణి, ఆమె సహాయకురాలికి సంబంధించిన రహస్యం యమదూత కేమాత్రం తెలియలేదు. అసలిప్పుడు వాళ్ళెక్కడుందీకూడా అతనికి అంతుచిక్కలేదు. ముఖ్యంగా మంత్రి సాధు ఈ విషయంలో తనను మోసగించాడన్న అనుమానం అతనిలో దృఢంగా నాటుకుపోయింది.

మంత్రికికూడా సమరసింహుడి జాడ ఏ మాత్రం తెలియలేదు. చంపబడిందతను కానప్పుడు అతనేమైనట్టు! ఇన్ని రోజులు కనిపించకుండా ఎక్కడ దాక్కున్నాడు? ఎందుకు దాక్కోవలసి వచ్చింది?

అహరహం ఈ ఆలోచనలోనే మునిగిపోయాడు సాధు. సమరసింహుడు దొంగచాటుగా తనమీదేం దెబ్బ తీస్తాడో నని అతని భయం. యమదూత తనమీద అనుమానపడు

తున్నాడు. ఇకతనకీ విషయంలో సాయం చేస్తాడన్న ఆశ కూడా లేదు. బికారి సమరసింహుడిని బంధించ గలిగినంత సమర్థుడు కూడా కాదు.

ఒకనాటి రాత్రి. మంత్రికి సమరసింహుడికి సంబంధించిన దిగులుతో సరిగా నిద్రపట్టడంలేదు. గదిలో ఒక మూలగా చిన్న దీపం వెలుగుతోంది. ఆ దీపం కాంతిలో తన కెదురుగా ఉన్న గోడవంక చూస్తూ ఏదో ఆలోచనలో మునిగి ఉన్నాడతను.

అకస్మాత్తుగా గదిలో దీపం ఆరిపోవడంతో చిమ్మ చీకటి అన్ని ప్రక్కలా ఆవరించి ఉంది. కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించడంలేదు. మంత్రి కంగారుగా మంచంమీద లేచి కూర్చున్నాడు. అవసరంకోసం వెలిగించడానికి తన దగ్గర కొవ్వొత్తికూడాలేదు.

కాసేపటికి కొంచెం కొంచెంగా కళ్లకేదో కనిపిస్తున్న ట్టనిపించసాగింది. ఒక ఆకారం తనవైపు నడచి వస్తున్న ట్టుంది. ఆ ఆకారాన్ని పోల్చుకోవడం చాలా కష్టం. తలమీద ముసుగు ఉంది. అది ఎవరో ఊహించుకోడానికి కూడా ఏమీ ఆస్కారం కనిపించడంలేదు.

ఆ భయంకరమైన ఆకారం తనవైపు రావడం, చేతిలో ఉన్న కత్తిని పైకెత్తడం మంత్రి చూశాడు. ఇక ప్రాణాల మీద ఆశ వదలుకుని ఓసారి బిగ్గరగా అరచి మంత్రి భయం కొద్దీ కళ్ళు మూసుకున్నాడు. వెంటనే స్పృహ పోయింది.

అంతే, ఆ తర్వాత ఏం జరిగిందీ తెలియదు. స్పృహ వచ్చేసరికి గదిలో దీపం వెలుగుతూనే ఉంది. ఇంకా

తెల్లవారలేదు కూడా. ఏ వ్యక్తీ గదిలో కనిపించలేదు. మంత్రిలేచి ఓసారి అన్నిమూలలా తిరిగి పరిశీలించిచూశాడు.

ఇంకా భయం అతనిని వదలలేదు. తన గదిలో రాత్రి ఎవరు ప్రవేశించారో; ప్రవేశించి అతను చేసిన పనేమిటో తెలియడంలేదు. తనను హింసించలేదు. ఎలాంటి వస్తువులూ గదిలోంచి పోలేదు. ఆరిపోయిందనుకున్న దీపం వెలుగు తోంది. దానిని తాను మాత్రం వెలిగించలేదు. దొంగ తనంగా ఎవరైనా గదిలో ప్రవేశిస్తే దీపం వెలిగించిపోతాడా వెళ్ళేప్పుడు?

అనేక సందేహాలు మంత్రిసాధు మనస్సు నావరించాయి. తాను కలకనలేదు కదా! అయితే మనస్సును ఎంత మరిపిద్దా మనుకున్నా వీలుకావడంలేదు. అది కలకాదు, నిజమే అని చెబుతోంది మనస్సు.

అయితే తన గదిలో ప్రవేశించిందెవరు? సమరసింహుడు కాదుకదా! అతను తప్ప తన గదిలో సామాన్యు లెవరూ ప్రవేశించలేరు. కాని అతను తన గదిలోకి వచ్చి ఏంచేసి నట్టు! తనమీది కెత్తిన కత్తిని దింపి ఎందుకు వెనక్కి వెళ్ళి పోయినట్టు! మంత్రి కెంతకీ ఏమీ తోచలేదు.

ఆలోచనలతోనే మిగిలిన రాత్రంతా గడచిపోయింది. క్రమంగా తెల్లవారింది. వెలుగుతోపాటు కొంత ధైర్యం కూడా అతని నావరించింది. లేచి తన పనులు చూసు కున్నాడు. బికారికీ విషయం తెలియచెయ్యడంకోసం అతనికి కబురు చేశాడు.

బికారికోసం ఎదురు చూస్తున్న మంత్రికి ఎదురుగావచ్చి నిలబడ్డాడు భటుడు.

“మహారాజాగారు మిమ్మల్ని ఉన్నపాటున రమ్మంటున్నారు,” అన్నాడు.

అనుకోకుండా వచ్చిన ఈ పిలుపుకు కొంత కంగారు పడ్డాడు మంత్రి. సమరసింహుడిని గురించి అడగడానికే పిలిపిస్తున్నాడని భావించాడు.

“వస్తున్నాను, పద,” అని భటుడిని పంపి వెంటనే తాను దుస్తులు వేసుకుని బికారి వస్తే కూర్చోమని చెప్పమని తన భటుడికాజ్ఞాపించి మంత్రి మహారాజు దగ్గరికి బయలుదేరాడు.

మహారాజుగారికి మంత్రిమీద చాలా నమ్మకం. ఆ నమ్మకం కారణంగానే ఆయన అతను ఏంచేస్తున్నాడో కూడా గమనించకుండా ఊరుకున్నాడు. ఎవరైనా మంత్రికి వ్యతిరేకంగా ఏమైనా చెప్పినా ఆయన నమ్మడు.

మంత్రి వెళ్ళేసరికి మహారాజు ఒంటరిగా గదిలో కూర్చుని ఉన్నాడు. కూర్చోమని అతనికి సంజ్ఞచేసి ప్రశ్నార్థకంగా చూశాడాయన. మంత్రి అక్కడున్న ఒక ఆసనంమీద కూర్చున్నాడు.

“సమరసింహుడి విషయం కనుక్కోడానికే పిల్చారనుకుంటాను,” మంత్రి హీనస్వరంలో అన్నాడు.

“ఔను. అతనిని గురించి నాకు ఆందోళనగా ఉంది. రాచకార్యాలకు సంబంధించిన ముఖ్య విషయాలెన్నో

అతనికి తెలును. అతని నెవరైనా పరరాజులు ఎత్తుకుపోయా రేమోనని అనుమానించాను," మహారాజా అన్నాడు.

"శక్తికొలదీ నేను, బికారి అతని జాడ తెలుసుకోడానికి ప్రయత్నించాం. కాని లాభంలేక పోయింది. అడవి అంతా వెదకి చూశాం," అన్నాడు మంత్రి.

మహారాజు ఏదో అనబోతుండగా ఒక భటుడు గదప లోకి వచ్చి నిలబడ్డాడు.

"బాబాజీగారు వచ్చారు," అన్నాడతను.

బాబాజీ మహారాజుకు ఆప్త మిత్రులలో ఒకడు. సమర సింహుడి జాడ ఎంతకూ తెలియకపోవడంతో బాబాజీ సహాయం కోరడంకోసం ఆయనకు కబురు పంపాడు మహారాజు.

"వెంటనే లోపలికి తీసుకురా," అని భటుడి కాజ్ఞా పించాడాయన.

భటుడు వెళ్ళిన కాసేపటికి బాబాజీ గదిలోకి వచ్చి మహారాజు సంజ్ఞ ప్రకారం ఉచితాసనం మీద కూర్చున్నాడు. మంత్రి సాధుకూడా అతని కభివాదనం చేశాడు.

"సమరసింహుడు చాలా రోజులుగా కనిపించడంలేదు. అతనెన్నడూ నాతో చెప్పకుండా ఎక్కడికీ వెళ్లలేదు. అతనిని గురించి ఆందోళన ఎక్కువగా ఉంది నాకు. ఎంత ప్రయత్నించినా మా కతనిజాడ తెలియలేదు. అందుచేత ఈ సందర్భంలో మీ సాయం కోరడానికి మీకు కబురంపాను." అన్నాడు మహారాజా బాబాజీతో.

బాబాజీ ఓసారి మంత్రివంక చూశాడు. తర్వాత మహా రాజువైపు తన చూపులు పోనిచ్చి నెమ్మదిగా అన్నాడు.

"అతనెక్కడో క్షేమంగానే ఉండి ఉంటాడని నా నమ్మకం."

"నేనూ అలాగే అనుకుంటూ వచ్చాను. కాని రాత్రి ఒక విచిత్ర సంఘటన జరిగింది. ఆ తర్వాత నన్ను అను మానం మరీ పీడించసాగింది," అన్నాడు మహారాజు.

"ఏమిటది?" బాబాజీ ప్రశ్నించాడు.

మహారాజు మంత్రివంక ఓసారి చూసి చెప్పనారం భించాడు.

"రాత్రి. చాలా ప్రొద్దు పోయింది. అప్పటికి నాకు మెలుకువ వచ్చింది. మళ్ళీ నిద్రపట్టలేదు. ఇంతలో ఒక్క సారిగా గదిలో ఉన్న రెండు దీపాలూ ఆరి పోయాయి. నేను వెంటనే లేచి కూర్చున్నాను. ఆ చీకటి లోనే కాసేపటికి ఒక ఆకారం నావైపు రావడం చూశాను. దగ్గరున్న చిన్నకత్తిని తడిమి చూసుకుని ఆ ఆకారం దగ్గరగా నడిచాను. ఆశ్చర్యంగా ఒక్కడుగు వెనక్కి వేశాను. అతను సమరసింహుడు. నా వంక చూసి తనను ముట్టుకో వద్దని సంజ్ఞ చేశాడు. ఎందుచేత అని అడిగాను. తాను మనిషి కాదని, దయ్యమనీ, మంత్రి సాధు తనను చంపివేశాడనీ అన్నాడు. నేను మరింత ఆశ్చర్యంగా కళ్లు నులుముకుని ఆ ఆకారం చూశాను. కాని ఎవరూ కనిపించలేదు. కాసే పటికి ఎలా వెలిగాయో తెలియదు, దీపాలు రెండూ

వెలిగాయి. నేను ఆ చుట్టు ప్రక్కలంతా వెదికాను. కాని ఎవరూ కనిపించలేదు.

మహారాజు చెప్పిన ఈ మాటలు మంత్రికి కంగారు కలిగించాయి. అయినా అతను తొణకకుండా కూర్చున్నాడు.

"దయ్యాలమీద మీకు నమ్మకముందా?" బాబాజీ మహారాజును అడిగాడు.

"పెద్ద నమ్మకమూలేదు, లేకనూపోలేదు. అయితే మంత్రి సాధు అతనిని చంపాడన్న విషయం ఏ మాత్రం నమ్మదగిందిగా లేదు," మహారాజు సమాధాన మిచ్చాడు.

"చూస్తే ఇందులో ఏదో గూడుపుఠాణీ ఉన్నట్టు కనిపిస్తోంది. సమరసింహుడిని బంధించి అతని వేషంలో శత్రువులెవరైనా నన్నూ మహారాజును విడదియ్యడానికి ప్రయత్నిస్తున్నారేమోనని నా కనుమానంగా ఉంది." అంటూ మంత్రి తన గదిలో జరిగిన సంఘటనను గురించి కూడా మరింత కల్పించి చెప్పాడు.

"నిజమే కావచ్చు. లేకపోతే ఒకేసారి రెండుచోట్ల ఇలాంటి సంఘటనలు జరగడమేమిటి?" అన్నాడు బాబాజీ. మహారాజు కూడా ఈ విషయాన్ని సమర్థించాడు.

"సరే. మీరు మీ ప్రయత్నాలలో ఉండండి. నేనూ సమరసింహుడి జాడ తెలుసుకోడానికి ప్రయత్నిస్తాను. తెలిస్తే వెంటనే మీకా విషయం తెలియచేస్తాను," అన్నాడు బాబాజీ చివరికి.

"ఈసారి మళ్ళీ ఆ దయ్యం కనిపిస్తే పట్టుకోడానికి ప్రయత్నించండి. నేను కూడా ప్రయత్నిస్తాను," అన్నాడు మంత్రి మహారాజుతో.

బాబాజీ మహారాజువద్ద సెలవుపుచ్చుకొని వెళ్ళిపోయాడు. మంత్రిసాధు కూడా తన ఆసనంమీదినించి లేచాడు.

'సమరసింహుడిని వెదకడానికి మరింత కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయించండి," అన్నాడు మహారాజతనితో. సరేనంటూ అతను కూడా గదిలోంచి బయట పడి తన గది వైపు సాగిపోయాడు.

గదిలోకి రాగానే అక్కడ తన కోసం వేచిఉన్న బికారిని తనతో రమ్మని సంజ్ఞచేశాడు మంత్రి. బికారి అతని ననుసరించాడు. ఇద్దరూ కాసేపటిలో భూగృహం లోంచి బయటికి వచ్చారు.

రాత్రి తన గదిలో జరిగిన సంఘటనను, మహారాజు చెప్పిన సంఘటనను బికారికి వివరించి చెప్పాడు మంత్రి.

"ఈ రెండు పనులు చేసిందీ సమరసింహుడే అయి ఉంటాడని నా నమ్మకం. నామీద మహారాజుకు నమ్మకం పోయేట్టు చెయ్యడాని కతను ప్రయత్నిస్తున్నాడనిపిస్తోంది నాకు" అన్నాడు చివరికి.

"నాకూ అలాగే అనుమానంగా ఉంది." అన్నాడు బికారి.

'అతను ఈ చుట్టుప్రక్కలే ఎక్కడో దాగి ఉండి ఉంటాడు. ఎలాగైనాసరే అతని జాడ కనిపెట్టాలి," అన్నాడు నిశ్చయ పూర్వకంగా మంత్రి.

ఇద్దరూ మాట్లాడుకుంటూ అడవిలో ప్రవేశించి కాసేప టికి చెట్లలో కలిసిపోయారు.

## 10

యమదూత ఏమీ తోచక అడవిలో అటూ ఇటూ తిరగ సాగాడు. చీకటి పడి చాలా నేపయింది. మసక వెన్నెల అన్ని దిక్కులా ఆవరించి ఉంది. ఆ కాంతిలో అన్ని వస్తువులు స్పష్టంగా కనిపించకపోయినా ఆకృతులు మాత్రం తెలుస్తూనే ఉన్నాయి. వాతావరణం హాయిగా, ప్రశాం తంగా ఉంది.

యమదూత అకస్మాత్తుగా చెట్ల ఆకుల చప్పుడు విని ఆగి పోయాడు. ఒక చెట్టు చాటున నిలబడి శబ్దం వచ్చినవైపు పరిశీలించి చూశాడు. కొంచెం దూరాన ఇద్దరు వ్యక్తులు ఏవో విషయాలు మాట్లాడుకుంటూండడం అతను గమనిం చాడు.

చప్పుడు కాకుండా యమదూత ఆ వ్యక్తులు నిలబడిన చోటికి వెళ్ళాడు. వాళ్ళ వెనకగా ఒక చెట్టు చాటున నిలబడి వాళ్లు మాట్లాడుకుంటున్న విషయాలు వినసారం భించాడు.

ఆ ఇద్దరిలో ఒకతను బాబాజీ. రెండవ వ్యక్తి నరసింగ భూపతి.

"యువరాజు రఘువీర్‌కు మా కళ్యాణినిచ్చి వివాహం చెయ్యడానికి నిశ్చయం జరిగింది. మహారాజుగారుకూడా ఇందుకు సమ్మతి చూపారు. కాని మంత్రి సాధుకు మాత్రం

ఎందుచేతనో నేనంటే పడదు," అన్నాడు నరసింగ భూపతి.

"మీరీవిషయంలో దిగులు పడకండి. భగవంతుని దయ వల్ల అన్ని పనులూ సలక్షణంగానే జరుగుతాయని నా నమ్మకం." బాబాజీ అన్నాడు.

"కాని, ఇప్పుడు మరొక అభ్యంతరం ఏర్పడింది. మహారాజు గారి ఆప్తులలో ముఖ్యుడైన సమరసింహుడి జాడలేదు. అతనేమైందీ తెలియలేదు అతని విషయం తెలిసేవరకు ఈ పని ఆగిపోతుంది." నరసింగభూపతి అన్నాడు.

బాబాజీ మందహాసం చేశాడు.

"మీరీ విషయాన్ని గురించికూడా విచారించ నక్కర లేదు. సమరసింహుడు క్షేమంగానే ఉన్నాడు. మారు వేషంలో తిరుగుతున్నాడు," నెమ్మదిగా అన్నాడు.

నరసింగభూపతి ఆశ్చర్యంగా బాబాజీ వంక చూశాడు. అతని మనస్సులోని సందేహం ఇంకా తీరినట్టు కనిపించడం లేదు.

"నేను చెప్పింది నిజం. సమరసింహుడిని హతమార్చ డానికి యమదూత, మంత్రిసాధు పన్నాగం పన్నారు. వాళ్ల చేతుల్లోంచి ఒక్క సమరసింహుడినేకాదు, రుక్మిణి వగైరాలను కూడా నేను అనుచరుల సాయంతో విడిపించుకు వచ్చాను. ఈ విషయంలో ఏమీ అనుమానం కలగకుండా మారువేషాలలో ఉన్న ఇతర వ్యక్తుల్ని ఆయా స్థలాలలో ఉంచి వచ్చాం," అన్నాడు బాబాజీ నొక్కి చెబుతూ.

"మరి సమరసింహుడు ఇప్పటివరకు బయటపడకుండా రహస్యంగా దాగి ఉండడానికి కారణం?" అని ప్రశ్నించాడు నరసింగభూపతి.

'యమదూత దగ్గరినించి విడిపించబడిన రుక్మిణి, ఆమె సహాయకురాలు నా భవనంలోనే ఉంటున్నారు. సమర సింహుడు మాత్రం అప్పుడే బయలుదేరి వెళ్ళిపోయాడు. తాను చనిపోయినట్టుగా అందరినీ నమ్మించి మంత్రిసాధు చేస్తున్న దుష్కార్యాలను అరికట్టడానికి ప్రయత్నించాలని అతను చూస్తున్నాడు."

బాబాజీ మాటలు యమదూతకు ఆశ్చర్యాన్ని కలిగించాయి. సమరసింహుడిని, రుక్మిణి వగైరాలను విడిపించుకు వెళ్ళి తనను మోసగించింది బాబాజీ అన్న మాట. అయితే బాబాజీ తన గుహలో బంధించబడి ఉన్న రుక్మిణిని, ఆమె సహాయకురాలిని విడిపించి, మరొకరి నా స్థానంలో ఎప్పుడు ఉంచాడో అతని కవగాహన కాలేదు.

యమదూత ఈ ఆలోచనలో ఉండగానే బాబాజీ అన్న మరో మాట అతనికి వినిపించింది.

"సమరసింహుడు ఇక్కడికి వచ్చి ఈ రాత్రి నన్ను కలుసుకుంటా నన్నాడు. అందుకోసమే నేనిక్కడికి వచ్చాను. మీరు వస్తారని నాకు తెలిసి ఉండడంచేత మిమ్మల్ని కూడా ఇక్కడికి పంపించమని నా అనుచరుల కాజ్ఞాపించి వచ్చాను," అన్నాడు బాబాజీ నరసింగ భూపతితో.

"అతనిక్కడికి ఎన్నిగంటలికి వస్తాడు?" అని ప్రశ్నించాడు నరసింగభూపతి.

"ఆ సంగతి నాకు తెలియదు. బాగా ప్రొద్దుపోవచ్చు కూడా" అన్నాడు బాబాజీ.

యమదూతకు అనుకోకుండానే ఒక ఉపాయం తట్టింది. తన ఉపాయం నెరవేరితే రుక్మిణిని తిరిగి తాను బంధించవచ్చు. అక్కడినించి యమదూత చప్పుడు చెయ్యకుండా ముందుకు సాగిపోయాడు.

బాబాజీలా వేషం మార్చుకోడానికి యమదూతకెక్కువసేపు పట్టలేదు. తన దగ్గర ఉన్న చిన్న అద్దంలో తన మారువేషా న్నొకసారి సంతృప్తిగా చూసుకుని యమదూత బాబాజీ భవనంకేసి బయలుదేరాడు.

బాబాజీ వేషంలోని యమదూతను ఎవరూ గుర్తుపట్టలేకపోయారు. బాబాజీ ముఖ్యానుచరులు కూడా అతను నిజంగా బాబాజీ అనే అనుకున్నారు. భవనంలో ప్రవేశించగానే యమదూత మామూలుగా తనకు తెలిసిన బాబాజీ గదిలో ప్రవేశించాడు. అక్కడున్న ఉన్నతాసనం మీద కూర్చుని రుక్మిణిని, ఆమె సహాయకురాలిని తీసుకు రావలసిందిగా అక్కడున్న ఒక భటుడి కాజ్ఞాపించాడు.

కాసేపట్లో రుక్మిణి తన సహాయకురాలితోసహా అక్కడికి వచ్చి బాబాజీ వేషంలోని యమదూతకు నమస్కరించింది.

"వెంటనే నాతో రావాలి. సమరసింహుడు మీ కోసం ఎదురుచూస్తూ అడవిలో నిలబడి ఉన్నాడు," అన్నాడు యమదూత వాళ్లవంక తన చూపులు పోనిచ్చి.

"మీ ఆజ్ఞ కాదంటామా !" అంది రుక్మిణి.

"మిమ్మల్ని మరొక సురక్షిత స్థానానికి చేర్చడానికి మేం ప్రయత్నిస్తున్నాం. నరసింగభూపతి అని నాకొక మిత్రుడున్నాడు. ఆయన ఇంట్లో మీరు సుఖంగా ఉంటూ యమదూత మీద పగ తీర్చుకోడానికి ప్రయత్నించవచ్చు. ఆయనమీద సాధారణంగా ఎవరికీ ఎటువంటి అనుమానమూ ఏర్పడదు" అన్నాడు యమదూత.

"సరే, వెళ్దాం," అంది మళ్ళీ రుక్మిణి.

"నరసింగభూపతి కూడా సమరసింహుడితోపాటు అక్కడే ఉన్నాడు మిమ్మల్ని తీసుకువెళ్ళడానికి మాత్రమే నేనిక్కడికి వచ్చాను," అంటూ యమదూత కూడా లేచాడు.

మళ్ళీ ఒక్కక్షణం ఆలోచించి రుక్మిణితో అన్నాడు.

"మీరు వేషాలు మార్చుకోండి. మగవేషాలు వేసుకుంటే మరీ మంచిది. లేకపోతే మిమ్మల్ని నిత్యం బయట పొంచి ఉండే యమదూత అనుచరులెవరైనా చూడవచ్చు."

రుక్మిణి అంగీకార సూచకంగా తల ఊపుతూ తన సహాయకురాలితో సహా మరొక గదిలోకి వెళ్ళిపోయింది. కాసేపటికా ఇద్దరూ మారువేషాలలో యమదూత దగ్గరకు వచ్చారు. వెంటనే ముగ్గురూ బయటకు బయలుదేరారు. యమదూతనే బాబాజీగా భావిస్తున్న అతని భటులుగాని, అనుచరులుగాని వాళ్ళనడ్డగించలేదు.

ఈ సారి వీళ్ళను తన గుహకు తీసుకు వెళ్లకుండా మరొక రహస్య స్థలానికెక్కడికైనా తీసుకుపోవాలని నిశ్చయించుకున్నాడు యమదూత. అందుకు మంథర భవనమే తగిన స్థలంగా కనిపించిందతనికి. మంథర తన మాట విని తనకు సహాయం చెయ్యకపోదని అతని ధైర్యం.

బాబాజీ భవన ప్రాంతంనుండి బయట పడగానే రుక్మిణిని ఆమె సహాయకురాలిని అరణ్యంలో మరొక మార్గాన భవానీ పురంవైపు తీసుకు వెళ్ళసాగాడు యమదూత. అతను బాబాజీ అన్న నమ్మకంతో ఆ ఇద్దరూ నిస్సందేహంగా అతని ననుసరించి సాగిపోతున్నారు.

చిరువెన్నెల ఆ అడవిలోని ప్రాణికోటికి అంతులేని ఆనందాన్ని చేకూరుస్తోంది. ముఖ్య శత్రువులను మోసగించి *తనతో తీసుకుపోతున్న యమదూత జయభేరి మ్రోగించి*నట్టుగా ఆనందించసాగాడు.

—: o :—

సమరసింహుడికోసం బయలుదేరిన మంత్రి, బికారి ఏంచేశారు? సమరసింహుడు రహస్యంగా చేసిన పనులేమిటి? యమదూత చేత చిక్కిన రుక్మిణి, ఆమె సహాయకురాలు ఏమయ్యారు? తర్వాత ఏం జరిగింది? మొదలైన విషయాలు మహామాయ 19వ పుస్తకం 'పరాజిత'లో చదవండి.

18 వ భాగాన్ని ప్రకటన ప్రకారం 20 వ తేదీ వెలువరించాం. కాని అప్పటికి సగం మందికి పైగా ఏజెంట్లు డబ్బు పంపలేదు. ఇక ముందు ఆలస్యం చేయక ఏజెంట్లు ప్రకటించిన తేదీలకు లోపే డబ్బుతో పాటు ఆర్డర్లు పంపుతారని నమ్ముతున్నాం. మేం ప్రకటించిన తేదీలకు పుస్తకాలు తప్పక వెలువరిస్తాం.

జూన్ 10 వ తేదీన

మహామాయ-19

# పరాజిత

జూన్ 15 వ తేదీన

మహామాయ-20

# ఛద్మవేషి

జూన్ 20 వ తేదీన

మహామాయ-21

# తారుమారు

తప్పక వెలువడతాయి

ఏజెంట్లు మరింత శ్రద్ధ వహించి ఆర్డర్లు పంపే విషయంలో మాతో సహకరించవలసిందిగా కోరుతున్నాం.

విజ్ఞాన సాహితి

టి. నగర్ : : మద్రాసు-17

జూన్ 1వ తేదీకి తయార్ !

గుండెల్ని పిండే సస్పెన్స్‌తో డిటెక్టివ్ నవల

# హత్యానేరం

డిటెక్టివ్ ఇంద్రజిత్ పరిశోధన

రచన : కనకమేడల

చదవడం మొదలుపెడితే ముగించకుండా వదలలేరు

చక్కని త్రివర్ణ ముఖచిత్రం

80 పేజీలు :: వెల రు. 0-8-0

ఏజెంట్లు తక్షణం తమ ఆర్డర్లు పంపాలి.

---

మహాభారతం, డిటెక్టివ్ సీరియల్, ముగ్గురు మిత్రులు - హాస్యనాటిక, ఆమె చెప్పింది - అద్భుతమైన సాంఘిక కథ, గొడ్డకాడబుడ్డోళ్లు, భానుడెగీ, భూమికథ, మరువలేని క్షణాలు, వెండితెర మొదలైన రసవత్తర గాథలతో, రచనలతో

# కథానిక

జూన్ నెల సంచిక మే నాలుగవ వారంలో వెలువడుతుంది.

వెల 40 నయాపైసలు

ఇంకా ఆర్డర్లు పంపని ఏజెంట్లు తక్షణం పంపాలి.

విజ్ఞాన సాహితి

టి. నగర్ :: మద్రాసు-17.

తెలుగు సాహిత్యంలో సీరియల్ నవల
అలా ఉన్న కొద్ది నవలలలో ప్రథమ స్థాన
మహామాయ. సంవత్సరం నించి సీరి
రూపంలో వెలువడుతున్న ఈ నవల పాఠ
విసుగు కలిగించక పోవడంలోనే ఉంది

ఈ నవలలోని మొత్తం భాగాలు

24

ఇంతవరకు వెలువడిన భాగాలు

18

మహామాయ సీరియల్ లో మొదటినించీ
మా వద్ద లభ్యమౌతాయి. వెంటనే కొని
చండి. చదవడం మొదలు పెడితే ముగించేవర
ఈ నవల మీ కెంతగానో వినోదానందా

A VIGNANA SAHITI Publicati